ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 10, అక్టోబర్ 2025 16 పేజీలు



2 లో..



# అక్రమాలపై గట్టిగా.. వార్తలు రాయండి

కాంట్రాక్టర్‌తో విసిగిపోయిన ఇంజనీర్ల విజ్ఞప్తి

పొలిటికల్ పవర్‌ముందు నిలబడలేకపోతున్నాం

నాణ్యత లేని మాట అక్షరసత్యం

అడిగితే ఖాతరు చేయడంలేదు

నియంతృత్వాన్ని నియంత్రించలేకున్నాం

పత్రికలముందు ఓ కీలక శాఖ ఆక్రందన

అశ్వారావుపేట/ప్రభాతవార్త

ప్రజాహిత పనుల సాకారానికి సారధ్యం వహించే..,ఆదో కీలక ఇంజనీరింగ్ విభాగం. ఇతోధికంగా నిధులొస్తాయి. వాటితో రహదారులు, భవనాలు, వగైరా పబ్లిక్‌వర్క్స్ పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రత్యేకించి అత్యంత మారుమూల ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పనకు ఈ శాఖ ప్రధాన దృష్టి సారిస్తుంది. కాగా రూ.కోట్ల ప్రజాధనంతో నిర్మితమవుతున్న ఓ "రహదారి" విషయంలో దీన్ని పర్యవేక్షించాల్సి ఉన్న ఓ ఇంజనీర్., కొందరు పత్రికలవారి వద్ద తన నిస్సహాయతను వ్యక్తం చేయడం బాధాకరం. ఇటీవల ఈ దారి లో చోటుచేసుకున్న అనేక అక్రమాలపై వివిధ పత్రికల్లో పుంఖానుపుం ఖాలుగా వార్తలు పోటెత్తిన విషయం తెలిసిందే. దీంతో సదరు ఇంజనీర్ ఓ ప్రముఖ పత్రికా విలేకరితో



9వ పేజీలో...

# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన నెల్లూరి

రూ.25.41 కోట్లతో మోడల్ స్టేషన్‌గా రూపుదిద్దుకుంటున్న రైల్వే స్టేషన్.. ..

ప్రయాణికుల సౌకర్యాలే బీజేపీ ప్రభుత్వ ధ్యేయం : బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు..

ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గురువారం ఈ పనుల పురోగతిని భారతీయ జనతా పార్టీ



# గుండెను.. పిండేస్తున్నారు

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 9 (ప్రభాతవార్త)

గుండెపోటు, గుండెపోటు ఎక్కడ చూసినా వయసుతో సంబంధం లేకుండా రోజు రోజుకి గుండెపోటుతో బాధపడుతున్న వారి సంఖ్య పెరిగిపోతుంది. ఇదే అదునుగా భావించిన కొన్ని గుండె సంబంధిత ప్రైవేట్ వైద్యశాలలు ధనార్జనే లక్ష్యంగా భావించి పేదల రక్తాన్ని పీల్చుకు తింటున్నారు. దీనికి తోడు ఆర్.ఎం.పి, ఆసుపత్రుల పి ఆర్వోలు ల సహకారం తో లక్షలకు పైగా ఫిజ్ లు లాగుతు మికింత మాకింత అంటూ లాభసాటి వ్యాపారం కొనసాగిస్తున్నారు. అసలు ఏంజియోగ్రామ్ కానీ, స్టంట్ కానీ ప్రభుత్వం నిర్ణయించిన రేట్ ఎంత అనేది ప్రశ్నార్ధకం. ఇంత జరుగుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రైవేట్ గుండె సంబంధిత ఆసుపత్రులపై పర్యవేక్షణ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఎంజియోగ్రామ్, స్టంట్ పేరుతో దోపిడీ

వైద్యుల దోపిడితో పేదల జేబుకు చిల్లు

అసలు స్టంట్ ఖరీదు ఎంత?

వైద్య ఆరోగ్యశాఖ పరిరక్షణ కరువు



2 లో..




2వ పేజీలో...

# అనుకున్నదే.. జరిగింది!

మధిర, ప్రభాతవార్త : అనుకున్నదే జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయ తలపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ రాజ్యాంగ సమ్మతం కాదన్న కోణంలో అత్యున్నత న్యాయస్థానం జీవో నెంబర్ 9 పై స్టే విధించడంతో గ్రామాల్లో వేడివేడిగా సాగిన రాజకీయం ఒక్కసారిగా చల్లబడింది. హైకోర్టు లో కేసు, ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై నిర్ణయం, తదనుగుణంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూలు విడుదల ప్రక్రియలు ఒకవైపు సందిగ్ధతను కల్పిస్తున్నప్పటికీ మరోవైపు అభ్యర్థుల వేట, లోకల్ పాలిటిక్స్ పొత్తుల ఎత్తుగడలపై రాజకీయ పార్టీలు రసవత్తరమైన చర్చకు తెర లేపాయి.

స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టేతో చల్లబడిన రాజకీయం

పాత రిజర్వేషన్లపై చిగురించిన ఆశావాహుల ఆశలు

రిజర్వేషన్లు మార్పుతో మారనున్న గ్రామస్థాయిరాజకీయం

ప్రభుత్వ ఆలోచనలు అడుగులపై భిన్నాభిప్రాయాలు

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 పై నే కేంద్రీకృతం చేస్తూ ఎన్నికలకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్న రీతిలో పిల్ దాఖలు కావడం తో రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా ప్రణాళిక యుతంగా నిర్వహించిన కులగనన ప్రక్రియ పై అత్యంత విశ్వసనీయంగా న్యాయకో వీధుల సూచనలు సలహాలతో ప్రతిపక్ష పార్టీల రాజకీయ ఎత్తుగడలను విమర్శలను పట్టించుకోకుండా ఎన్నికల నిర్వహణకు అడుగులు వేయడంతో ఉత్కంఠ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అన్న మీమాంస ప్రజల్లో వెల్లడైంది. కాగా ప్రస్తుతం 42శాతం రిజర్వేషన్ల తో ఇచ్చిన ఎన్నికల షెడ్యూలు రిజర్వేషన్ల ప్రక్రియ పరిస్థితులు అధికార పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల లో ఉన్న ఆశావాహులకు ఆశని పాతంగా మారడం వారి రాజకీయ భవితవ్యానికి ప్రశ్నార్థకంగా నిలవడంతో అన్ని పార్టీలలో పరోక్షంగా ఎన్నికల ప్రక్రియ వాయిదా పడడం పాత రిజర్వేషన్ల క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అభిప్రాయాలు వెల్లడి కావడం గమనార్హం.

## అనుకున్నదే జరిగింది !

### (మొదటి పేజీ తరువాయి..)

ఇందుకు కారణం రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటమి లకు ఆయా పార్టీల పై ప్రజల్లో ఉన్న నమ్మకం విశ్వాసంతో పాటు స్థానిక అంశాలు ప్రత్యేకించి ఆర్థిక పరిస్థితులు ప్రభావాన్ని చూపడం జరుగుతుంది. ప్రస్తుతం వెలువరించిన రిజర్వేషన్ల ప్రక్రియలో పార్టీ కోసం పనిచేసే నిక్కార్సైన నాయకులకు కొద్దో గొప్పో ఆర్థిక బలం కలిగిన నాయకత్వానికి కీలకమైన ఎంపీపీ జడ్పీటిసి స్థానాల్లో పోటీపడేందుకు అవకాశం లభించకపోవడంతో అధికార పార్టీలో కూడా ఆశించిన రీతిలో ఉత్సాహం కనిపించకపోవడం జరిగింది. అధికార పార్టీ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్ష పార్టీలు వామపక్ష పార్టీల పరిస్థితి మరింత ఆగమ్య గోచరమైన పరిస్థితులను ఆలోచనలను మారాయి. కాగా పరిస్థితులు ఎలా ఉన్నా మధిర నియోజకవర్గ పరిధిలో మాత్రం టిఆర్ఎస్ పార్టీ వామపక్ష పార్టీ సిపిఎంతో పొత్తులను ఖరారు తీసుకోవడం అభ్యర్థులతో నామినేషన్ వేయించేందుకు మౌఖిక అంగీకారాలతో సిద్ధపడటం జరిగాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన సహజమిత్రుడు సిపిఐ పార్టీతో పొత్తుల్లో ఉన్నట్లు ప్రచారం జరిగిన దానికి పూర్తిస్థాయి నిర్ణయం జరగలేదన్న విషయం తెలిసిందే. కాగా హైకోర్టు జీవో నెంబర్ 9 పై స్టే విధిస్తూ నిర్ణయం ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం వేసే అడుగుల కు అనుగుణంగా రిజర్వేషన్ల మార్పుతో పాటు రాజకీయ పార్టీల మధ్య పొత్తుల ప్రక్రియ జరిగే అవకాశం ఉందనేది సుస్పష్టం.

#### పాత రిజర్వేషన్లపైనే ఆశావాహుల ఆశలు

రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ జీవో 9 తో ఎన్నికలకు వెళ్లడంతో రిజర్వేషన్ల తో రాజకీయంగా ప్రజాప్రతినిధులుగా ఎదగాలన్న ఆశలు గల్లంతైన ఆశావాకుల కు అత్యున్నత న్యాయస్థానం విధించిన స్టే వారి ఆశలకు మరో మారు జీవం పోసింది. అనివార్య పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం పాత రిజర్వేషన్ల ప్రాతిపదికనే స్థానిక సంస్థల ఎన్నికలకు పంచాయతీ ఎన్నికలకు సిద్ధమైతే తమ రాత మారుతుంది అన్న ఆశలు అనేకమంది నాయకుల్లో వెల్లడి కావడం గమనార్హం.

#### రాష్ట్ర ప్రభుత్వ అడుగుల పై భిన్నాభిప్రాయాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చేసిన ప్రయత్నాలు వేసిన అడుగులు బీసీ వర్గాల్లో హర్షాతిరేఖాలను వెల్లడించింది అనేది సుస్పష్టం. అయితే రాజ్యాంగ పరిమితులకు లోబడి పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పార్లమెంటులో చట్టం జరిగితే తప్ప అమలుకు ఆస్కారం లేని పరిస్థితుల పై ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలనుకోవడం కొంత సాహసమే అయినా అది ఆచరణ యోగ్యం కాదన్న న్యాయ కోవిదులు, రాజకీయ మేధావులు, రాజ్యాంగ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రాజ్యాంగ పరిధిలో సవరణలకు అవకాశం ఉన్న అంశాలను పరిగణలోకి తీసుకొని చట్టంలో ఉన్న అవకాశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసినా దానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడం జరుగుతుందనేది రాజకీయ విమర్శకుల అభిప్రాయం. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తోపాటు గ్రామస్థాయి రాజకీయాలలో ఆయా పార్టీల భవితవ్యంతో పాటు రాజకీయ నాయకుల ఉనికికి మార్గ నిర్దేశకం గా మారనున్నదని చెప్పవచ్చు. ప్రస్తుతం హైకోర్టు 6 వారాల గడువు విధించిన నేపథ్యంలో ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం వ్యూహాత్మకంగా ఉండాలని అన్ని వర్గాల నుండి రాజకీయ పక్షాల నుండి వెళ్లడవుతున్న అభిప్రాయం.

## దొంతి ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**కొత్తగూడ అక్టోబర్ 9 ప్రభాత వార్త**

ఇటీవల మాతృవియోగానికి గురైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ గంగారం మండలాల నాయకులు



గురువారం కలిసి పరామర్శించారు. వారి మాతృమూర్తి కాంతమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్, నాయకులు బిట్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, వజ్జ సురేందర్, బోయినేని ప్రశాంత్ రెడ్డి. నోముల ప్రశాంత్, వల్ల పు రంజిత్ , చెన్నూరి మహేందర్ లు పాల్గొన్నారు.

## అక్రమాలపై గట్టిగా వార్తలు రాయండి

### (మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ..,"గట్టిగా వార్తలు రాయండి. కాంట్రాక్టర్ అసలు మా మాట వినడంలేదు. పైగా తనకు రాజకీయ పలుకుబడి ఉందంటూ ఖాతరు చేయడంలేదు. నిజంగానే ఈ పనులన్నీ నాసిరకమే. అడిగితే సమాధానం చెప్పే దిక్కులేదు. ఇలాఐతే మేమెలా పనిచేయగలం". ఇదీ ఆయన ఆవేదన. నిజమే మరి..ఏదేని ప్రజాహిత పనుల్లో నూటికి నూరుశాతం నాణ్యత ఉంటుందని, ఉండాలనీ కూడా ఎవరూ కోరుకోరు. కానీ గుడినీ గుడిలో లింగాన్నీ మింగేయాలని చూస్తే, రూ.కోట్లు పెట్టి చేస్తున్న పనుల్లో కనీస స్థాయిలో నాణ్యత లేకపోతే..,నిత్యం ఈ రోడ్ని వాడుకునే ప్రజలంతా ఏమంటారు. ప్రభుత్వాన్నీ పాలకుల్నీ తిట్టిపోయరా. ఇప్పుడదే జరుగుతున్నది. పురిట్లోనే సంధి రోగం వచ్చిందన్న సామెతలా దీని నిజస్వరూపం మొదట్లోనే తేలిపోయింది. ఇది కవలం కాంట్రాక్టర్లు డబ్బులు మింగడానికి మాత్రమే నంటూ అటూగా వెళ్లే ప్రతీవారూ దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ క్రమంలో ఆ ఇంజనీర్ అశక్తతని పరిగణలోకి తీసుకుని మాట్లాడుకున్నట్లయితే., ఎవరైతే సాంకేతిక నిపుణులు వర్కుని పర్యవేక్షించి నాణ్యమైన సరుకు ప్రజలకు అందించాల్సి ఉందో.,అదే అధికారి చేతులెత్తేస్తే ఇక ఇంతకన్నా దారుణపరిస్థితులు ఇంకేముంటాయి. తెల్లవాడినుంచి మనం స్వతంత్ర్యాన్ని తెచ్చుకున్నది ఇందుకేనా. ఓ కాంట్రాక్టర్ నియంతృత్వాన్ని నియంత్రించలేని ఇంజనీరింగ్ విభాగం ఉండిమాత్రం ఏం ప్రయోజనం. ఇవేమీ కాంట్రాక్టర్ల సొంత సొమ్ములు కావు ప్రజాధనం. మాట వినకపోతే పై అధికారులకు నివేదించాలి. ఇక్కడ ఇంజనీరింగ్ అధికారులే సుప్రీం. వీళ్ళ బెదిరింపులకు భయపడి నాసిరకం నిర్మాణాలకు బిల్లులు చేసి పారేస్తే, ఆ రహదారులు ఒక్కనాటితో మరుగున పడవు. ఈ సమస్య రోజూ ప్రస్తావనకు వస్తూ ఉంటుంది. అవినీతీ అక్రమాలంటూ నిత్యం ప్రజలు గగ్గోలు పెడతారు. కోర్టుల్లో ప్రజాహిత వ్యాజ్యాలు వేస్తారు. ప్రతీ దానికీ ఇంజనీర్లే బాధ్యత వహించాలి. గుత్తేదారుదేముంది.,బిల్లు తీసేసుకుని పత్తా లేకుండా పోతారు. ఇరుక్కుపో యేది ఇంజనీర్లే కదా. అందుకని మీ పవర్ ఉపయోగించాలి. అవసరమైతే విషయాన్ని ప్రజలందరిముందరకు తెచ్చి అధికార పార్టీ నాయకుల(ఆకొందరు) భాగోతాలు బయటపెట్టాలి.

#### చిన్న కాంట్రాక్టర్లకు పెను భారం

సబ్‌కాంట్రాక్ట్ పొందిన కొందరు కొన్ని వర్కుల్లో నానా అగచాట్లు పడుతున్నారు. ఉదాహరణకు ఓ తార్ రోడ్ పనినే ప్రస్తావిద్దాం. ఇప్పటికే నాసిరకం నిర్మాణం జరిగిపోయింది. "తారుపొరా లేక ఉల్లిపొరా" అన్న చందంగా ఉందా రహదారి సొంపు. ఎన్నోరోజులు ఆగదు. అసలిప్పుడే లేచిపోతున్నది. ఇదేమని అడిగితే కొందరు సబ్ కాంట్రాక్టర్లు చెబుతున్నది గమనిస్తే వారి పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదనే అనుకోవాలి. తమకు అనుభవం లేకపోవడం, మిషన్ సరిగా సహకరించకపోవడం వంటి పర్యవసానంతో ఆ రోడ్ సరిగా రాలేదంటూ కొందరు పత్రికలవారి వద్ద వాపోయారు. సరే.,వీరికి అనుభవం లేదు. మరి పనులు జరుగుతున్న సమయంలో ఇంజనీర్లేమై పోయారు. వారి పర్యవేక్షణ లేకుండా పని చేయకూడదు కదా. ఒకవేళ వాళ్ళే ఉండిఉంటే ఈ నాసిరకం పనులకు ఆస్కారం ఏర్పడేది కాదు కదా. అంటే సివిల్ వర్కులు జరిగే సందర్భంలో ఇంజనీర్లు అక్కడ ఉండటంలేదన్నమాట. లేదా ఇందాక చెప్పుకున్నట్లు కాంట్రాక్టర్లకు భయపడి ఎక్కడైనా దాక్కున్నారా. ఖచ్చితంగా తేలాల్సిన తేల్చాల్సిన అంశమిది.

## బోడగుట్ట తండాలో పోషణ మాసోత్సవం

**కేసముద్రం, అక్టోబర్ 9, ప్రభాతవా**



మండలంలోని పిక్లా తండా శివారు బోడగుట్ట తండా అంగన్వాడి సెంటర్లో గురువారం పోషణ మాసోత్స వం కార్యక్రమం నిర్వ హించారు. ఇం దులో పోషకాలను అందించే 20 రకాల పిండి వంటలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ ఎస్ ప్రేమ జ్యోతి మాట్లాడుతూ చిన్నపిల్లలకు జంక్ ఫుడ్ ఇవ్వవద్దని, నూనె పదార్థాలు, చక్కెర, చిప్స్ వంటి వాటికి దూరంగా ఉంచాలన్నారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలన్నారు. పిల్లల పెరుగుదల విషయంలో ఎప్పటికప్పుడు పోషకాహారం అందిస్తూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో తయారుచేసిన పదార్థాలను పిల్లలకు అందించారు. హాజరైన వారందరితో పోషకాహారం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గనె యాదగిరి, కార్యదర్శి ఇ.నివాస్ రెడ్డి, టీచర్ గానె పావన, అంగన్వాడి టీచర్లు జీ. నీల, టి. వాణి, ఈ. జ్యోతి, బి. సునీత, బి. స్వప్న, జి. పద్మ, ఆశ వర్కర్లు ఎం. నాగలక్ష్మి, ఎ. ఎస్. ఉపేంద్ర పాల్గొన్నారు.

## గుండెను పిండేస్తున్నారు

### (మొదటి పేజీ తరువాయి..)

నేటి సమాజంలో మారిన ఆహారపు అలవాట్లు ప్రజలలో బి పి, షుగర్ నియంత్రణ లోపాలు కూడా ఒకరకంగా గుండెపోటు కు తావిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రజలు గుండె వైద్యులను సంప్రదిస్తే, వైద్యులు వైద్యానికి అయ్యే ఖర్చు ముందుగా చెప్తే వారి ఆస్తులను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నానాటికి గుండె జబ్బులు బారిన పడుతున్న వారి సంఖ్య పెరిగిపోతుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం కారణంగా అక్కడ బ్లాక్ ఏర్పడుతుంది. గుండెకు రక్త సరఫరా నిలిచిపోవడంతో గుండెపోటు వస్తుంది. బాధితులు ప్రైవేటు వైద్యశాలలో డాక్టర్లను సంప్రదించగా ఏంజియోగ్రామ్ చేయాలంటూ వీలైతే స్టంట్ వేయాలంటూ బాధిత కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేసి లక్షల్లో ఫీజులు గుంజుతున్నారు. ఇటీవల కాలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి చెందిన ఒక వ్యక్తి, ఖమ్మం నెహ్రూ నగర్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సంప్రదించగా స్టంటు వెంటనే వేయాలంటూ కుటుంబ సభ్యులను భయాందోళనకు గురి చేయగా 1,80,000 ఒక స్టంట్ కు ముక్కుపిండి వసూలు చేశారు. కానీ మూడు రోజులకే మళ్లీ గుండె సమస్య తో అదే ఆసుపత్రి కి తీసుకురాగా స్టంట్ ఫెయిల్ అయిందని మళ్ళీ స్టంట్ వేయాలని మళ్లీ 1,80,000 కట్టాలని చెప్పడంతో చేసేదేమీ లేక బాధితుడు బంధువులు ఇంటికి తీసుకువెళ్లగా కొద్ది రోజులకు ఆయన మృత్యువాత పడ్డాడు. ఇదేవిధంగా ఖమ్మం పాండురంగాపురానికి చెందిన ఓ మహిళ ఛాతి నొప్పి సమస్యతో జమ్మిబండ ఏరియా బోనకల్ రోడ్డులో గల ఆసుపత్రిని సంప్రదించగా మీ గుండెకు వచ్చే నరాలు కట్ చేయాలని చెప్పగా ఆమె హైదరాబాదు నగరంలోని ఆసుపత్రిని సంప్రదించారు, అక్కడ వైద్యులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి చూడగా ఆమెకు గుండె కి సంబంధించిన ఎలాంటి సమస్య లేదని చెప్పడంతో ఆ మహిళ అవాక్కయింది. ఇదేవిధంగా ఖమ్మం జిల్లా వైరా మండలం పినపాక కు చెందిన ఓ ప్రభుత్వ వైద్యుడికి శ్వాస సమస్య రాగ ఖమ్మం లో ఓ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకోగా వైద్యులు స్టంట్ వేయాలంటూ సూచించారు. దాంతో బాధితుడు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించుకోగా గుండెకు సంబంధించిన రిపోర్టులు నార్మల్ గా ఉన్నాయని వైద్యులు చెప్పడంతో అవక్కయ్యారు. దీన్నిబట్టి ఖమ్మం నగరంలో గుండెకు సంబంధించిన ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం ఏ విధంగా అందిస్తున్నారో అర్థమవుతుంది.

#### స్టంట్ రేట్ ఎంత....?

ఆరోగ్యశ్రీ పథకంలో వేస్తున్న స్టంట్ లకు విదేశాల నుండి దిగుమతి చేసుకున్న స్టంట్ లకు జీవిత కాల విషయంలో పెద్ద తేడా ఏమీ లేకపోయినా విదేశీ పేరుతో అధిక మొత్తం గుంజేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అసలు స్టంట్ రేట్ ఎంత అనేది మిలియన్ డాలర్ల మిస్టరీ. ఓ ఆసుపత్రిలో ఒక స్టంట్ కు 70,000 తీసుకోగా, అదే స్టంటు మరో ఆసుపత్రిలో లక్షకు పైగా తీసుకుంటున్నారు. స్టంట్లలో తేడా లేకపోయినా కొనుగోలులో తేడా ఎందుకు వచ్చిందంటే సమాధానం కరువైతుంది. ఎంత విలువైన స్టంట్ అయిన కొంత మేర కాల పరిమితి ఉంటుందని వైద్య నిపుణులు చెప్తున్నారు, అయినా కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు మాస్టర్ ఖరీదైందని చెప్తూ అధిక మొత్తంలో డబ్బులు పిండుతున్నారు. అసలు స్టంట్ ఎంత అనేది మిస్టరీ.

#### వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ కరువు....

ఖమ్మంలో ప్రైవేట్ ఆస్పత్రులను పర్యవేక్షించాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిరక్షణ లోపం స్పష్టంగా ఉందని బాధిత కుటుంబాలు, జిల్లా ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ఇది ప్రతి ఆసుపత్రిలో ఐసి వైద్య పరీక్షల నిమిత్తం ఎంత వసూలు చేస్తున్నారని వివరాలు ఆసుపత్రిలో బోర్డులో ఉండాలి. కానీ బోర్డుల మీద ఉండాల్సిన ధరలు ప్రైవేట్ ఆస్పత్రిలో వసూలు చేసే ధరలకు పొంతన ఉండదు. కొన్ని ఆస్పత్రులకు అనుమతులు ఉన్నాయా, అర్హులైన డాక్టర్లు ఉన్నారా, ఐసీయా విభాగాలు రోగి వెల్లిస్తున్న రసీదులు ఇస్తున్నారా అని పట్టించుకునే నాధుడే లేడు. ఇదే అదునుగా చేసుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైద్యం వ్యాపారంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదైనా ఆస్పత్రి సమస్య రాగానే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందని వైద్యం చేపించుకున్న బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ల్యాబు ఆస్పత్రుల్లోని సౌకర్యాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రైవేట్ చిట్టీలు నడిపిన వ్యక్తికి ఐదేళ్లు జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*

ప్రైవేటు చిట్టి లు నడిపి మోసం చేసిన వ్యక్తికి ఐదు సంవత్సరముల కారాగార శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి... కొత్తగూడెం బస్తి చెందిన ఎండి నిజాముద్దీన్ స్థానికంగా గంగాభిషన్ బస్తి కి చెందిన జక్కుల వెంకన్న తన కుటుంబంతో గత కొన్ని సంవత్సరంల నుండి నివాసం ఉన్నందున పరిచయాలు బాగా పెరిగినందున మనిషికి రూ.ఒక లక్ష, రూ .ఒకటిన్నర లక్ష విలువగల చిట్లీ లు నిర్వహించాడు తనతో పాటు ఎల్.సుధ,పరపతి ,లక్ష్మణ్ రెడ్డి, పేరం నరేష్ , కోలా, సాల్మన్ రాజు, పరపతి వీరబాబు, మణమ్మ ,పెరుమాళ్ళు నాగేశ్వరరావు మరికొందరు మొత్తం 20 మంది కలిసి అతని వద్ద చిట్టీలు వేయించుకొన్నారు. ఎటువంటి బాకీలు లేకుండా చెల్లించినప్పటికిని మొత్తం రూ.16, 41,000 చెల్లించకుండా మోసం చేసి పారిపోయాడని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 2017 నవంబర్ 25న అప్పటి ఎస్ ఐ. జి.తిరుపతికి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకోగా అప్పటి ఇన్స్పెక్టర్ కే. కుమారస్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం జక్కుల వెంకన్న పై నేరం ఋజువు కాగా సెక్షన్ 420 ఐ.పి.సి. ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ.3,000 ల జరిమానా, సెక్షన్ 5 తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,1999 ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ .3000 జరిమానా కలిపి మొత్తం 6000 జరిమానా చెల్లించాల్సిందిగా తీర్పు చెప్పారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలెనని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించారు .కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ నేరేడు వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి కె.వీరన్న లు సహకరించారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి తహసీల్దార్

*చిట్యాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

చిట్యాల మండల తహసీల్దార్ గగులోతు కృష్ణ గురువారం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. మహబూబ్నగర్ ఏసీబీ డీఎస్పీ, నల్లగొండ ఇన్చార్జ్ ఏ సి పి డి ఎస్ పి సీహెచ్ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాంపల్లి గ్రామంలోని మేసర్స్ రత్న హౌసింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన 172 సర్వే నంబర్ భూమిని పరిశీలించి, పోలీస్ స్టేషన్‌కు రిపోర్ట్ ఇవ్వడం కోసం, అలాగే 172 సర్వే నంబర్‌లో గల భూమిని మ్యూటేషన్ చేయడం కోసం తహసీల్దార్ గగులోతు కృష్ణ సంస్థ ప్రతినిధుల వద్ద రూ.10 లక్షలు లంచంగా డిమాండ్ చేశారు. చివరికి ఐదు లక్షలకు బేరం కుదరగా, గురువారం సంస్థకు చెందిన వ్యక్తి రూ.2 లక్షలు తహసీల్దార్‌కు చెందిన ప్రైవేట్ వ్యక్తి గట్టు రమేష్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి వారిని పట్టుకున్నారు.

## ఆకుకూరలతో ఆరోగ్యం పోషకాహారంతో ఆరోగ్య సంరక్షణ : సూపర్వైజర్ లలితమ్మ



*కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామం లో పంచాయతీ స్థాయిలో



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భం గా నూనె,పంచదార తక్కువ ఉపయోగిం చి తయారు చేసిన వంటకాలను ప్రదర్శిం చారు.మూడవ నెల గర్భిణీకి సీమంతం కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోవింద్రాల సర్కిల్ సూపర్వైజర్ వి. లలితమ్మ,అంగన్వాడి టీచర్లు చంద్రకళ, కమల,జ్యోతి,భాగ్యమ్మ,సరోజ,లక్ష్మి,ఝాన్సీ, ఉష,తల్లులు పాల్గొని ఆరు నెలల నుండి తొమ్మిది నెలల పిల్లల గృహ సందర్శనలు చేసి తల్లిపాలు,అనుబంధ పోషకాహారం గురించి వివరించడం జరిగింది.




## వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు జారిపడి మహిళ మృతి

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 09 (ప్రభాత వార్త)*



వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు మహిళా బావి గట్టుపై ఉన్న గడ్డిని కొయ్యబోయి కాలుజారి బావిలో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంపాటి ఆశ (33) తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వ్యవసాయ బావి గట్టుపై గడ్డిని కోస్తుండగా కాలుజారి ప్రమాదశాతు బావిలో పడి మృతి చెందిందని, భర్త పరుశురాం, ఆశ దంపతులకు వివాహం అనంతరం సుదీర్ఘ కాలం మగ సంతానం కలిగిందని, పుత్రోత్సాహంతో సంతోషపడుతున్న తరుణంలో ఇలాంటి విషాద సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమని వారు తెలిపారు. ఆశ మరణంతో గ్రామ ప్రజల అందరిని శోకసముద్రంలో పడేసింది. ఏదేమైనా వ్యవసాయ పనులు చేసే మహిళలు, వ్యవసాయ కూలీ వ్యవసాయ బావి వద్ద, కరెంటు మోటార్ల వద్ద జాగ్రత్తలు పాటించి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటే ఇలాంటి రానా నష్టం జరగకుండా ఉంటుంది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని స్థానిక పోలీసులు పరిశీలించి ఆశ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం



*తల్లాడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని, బిజేపి మినహా వామపక్ష, లౌకిక రాజకీయ పార్టీలతో కలిసి వచ్చే శక్తులను కలుపుకుని స్థానిక ఎన్నికలకు వెళ్తామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం నాయకులు నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో నిర్వహించిన సిపిఎం తల్లాడ మండల కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ పాలకవర్గ పార్టీలు ఏదైనా ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, ముచ్చింతల చెన్నాయ్య, రాజబోయిన సైదులు, షేక్ నన్నేసాహెబ్, మన్నేపల్లి రామారావు, ఆదూరి జీవరత్నం, కట్టా దర్గయ్య, గండమాల ఆనందరావు, పేరసాని వెంకటయ్య, పులి వెంకట నర్సయ్య, పాటిబండ్ల సత్యనారాయణ, మేడి భిక్షం, ఆదూరి యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*తల్లాడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

మండల పరిధిలోని 11 కెవి అంజనాపురం ఫీడర్‌లో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా అంజనాపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నాథపురం, కొత్త వెంకట గిరి, రామచంద్రాపురం, గాంధీనగర్ తండా గ్రామాలలో ఈ రోజు (శుక్రవారం) ఉదయం గం. 9:30 నిమిషాల నుండి మధ్యాహ్నం గం. 11:30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తల్లాడ ట్రాన్స్‌కో ఏఈ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మహాలక్ష్మి పథకం..ఎటు పాయే

**గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ఎదురు చూస్తున్న మహిళలు.**

**ప్రభుత్వంపై మహిళలు మండిపాటు.**

*ఏన్కూరు,అక్టోబర్ 09, ప్రభాత వార్త :*

గత 2023 సంవత్సరం శాసన సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో అధికారంలో కి రావడాని కి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చి..అధికారంలోకి వచ్చిన త ర్వాత వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరి చింది.అందులో మహాలక్ష్మి పథకం ఒకటి..దీని ద్వారా ప్రతి మహిళ కు నెలకు గాను 2,500 రూపాయలు అకౌంట్లో జమ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మహి ళలకు హామీ ఇచ్చింది.ఎన్నికలలో ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చి మహిళల ఓట్లతో అధికారాన్ని కైవసం చేసుకొని 2023 డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రములో అధికారాన్ని కై వసం చేసుకుంది.కానీ మహిళలకు ఆశ చూపిన మహాలక్ష్మి పథకం ఇప్పటికీ కూడా అమలు చేయకపోవడమే కాకుండా కనీసం మహాలక్ష్మి పథకం ఊసే ఎత్తడం లేదు. ఎంతో కాలంగా మహిళలు ఎదురుచూస్తున్న మహాలక్ష్మి పథకానికి ఇ ప్పటికీ అతి గతి లేకపోవడంపై మహిళలు మండి పడుతున్నారు.మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున..కాంగ్రెస్ సర్కార్ హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం అమలు గురించి ఎన్నికల నాటి నుండి ఎదురు చూస్తున్న మహిళా మణులకు ప్రభుత్వ ఒక గుడ్ న్యూస్ చెప్పింది. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహాలక్ష్మి పథకం ప్రారంభించి..ప్రతి మహిళ అకౌంట్లో 2,500 రూపాయలు జమ చేసి పథకాన్ని పకడ్బందీ గా అమలు చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తే అందుకు ఆనంద పడ్డ మహిళలకు మరోసారి నిరాశ మిగిలింది.మహాలక్ష్మి పథకం అమలు కానీ కాంగ్రెస్ స ర్కార్ మరోసారి మహిళలను మోసం చేసిందని అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా మహాలక్ష్మి పథకానికి సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించకపోవడం దారుణమని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా పాలన సదస్సులో దరఖాస్తులు అందజేత..సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2023 డిసెంబర్ 9వ తేదీన అధికారం చేపట్టిన 15 రోజులకే గ్రామాలలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి ఆరు గ్యారంటీల అమలుకు అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. దరఖాస్తుల్లో సబ్సిడీ గ్యాస్..కరెంట్ జీరో బి ల్లు..ఇందిరమ్మ ఇండ్లు..ఆసరా పెన్షన్..ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..మహాలక్ష్మి పథ కం వివరాలు ఉన్నాయి.మహాలక్ష్మి పథకం కోసం కూడా మహిళలు అందులో దర ఖాస్తు చేసుకున్నారు.దరఖాస్తులు తీసుకొని ఏడాదిన్నర కాలం గడిచిన గాని ఇంత వరకు మహాలక్ష్మి పథకం అమలు కాకపోవడంపై మహిళలు మండి పడుతున్నారు.

**ఎంతో ఆశపడి ఎలక్షన్లో ఓట్లు వేసినాము..లక్ష్మి. హిమాంనగర్ గ్రామం.**



ప్రభుత్వం ఏర్పాటు అయినా వంద రోజుల్లోనే ప్రతి మహిళకు నెలకు 2,500 రూపా యలు మహాలక్ష్మి పథకం ద్వారా అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే మేమెంతో ఆశపడ్డాము.ఇప్పటి వరకు ప్రభుత్వం మాకు డబ్బులేయ్యలేదు.హామీల ప్రకారం మాకు మహాలక్ష్మి పథకం అందజేయాలి.

**ఏడాదిన్నర గడిచింది..కానీ మహాలక్ష్మి అందలేదు..**



**కృష్ణకుమారి.నాచారం గ్రామం.**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర గడిచింది

# విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ సిహెచ్. కృష్ణవేణి అధ్యక్షతన సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్. కృష్ణవేణి మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరంలో భారత ప్రభుత్వము ద్వారా అమలులోకి వచ్చిందని తెలిపారు. చట్టం ద్వారా ప్రతి పౌరుడు ప్రభుత్వ శాఖల నుండి సమాచారం పొందగల హక్కు పొందినట్లు వివరించారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత మరియు బాధ్యతాయుత పరిపాలన కొరకు ఈ చట్టం ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థులు కూడా ఈ చట్టం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకొని, సమాజంలో అవగాహన కలిగించాలన్నారు. సీనియర్ బోటనీ అధ్యాపకులు పవన్ కుమార్ మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం కింద ఒక పౌరుడు ప్రభుత్వ కార్యాలయాలకు లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసి, 30 రోజుల్లోగా సమాధానం పొందవచ్చని వివరించారు. విద్యార్థులు తమ విద్య, స్కాలర్షిప్, పరీక్షలు, ప్రభుత్వ పథకాల వంటి విషయాలపై కూడా సరైన పద్ధతిలో సమాచారాన్ని అడగవచ్చని చెప్పారు. ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత కోసం ఈ చట్టం ఒక శక్తివంతమైన సాధనమని విద్యార్థులకు వివరించారు. ఎకనామిక్స్ అధ్యాపకులు మస్తాన్ బాబా మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం వల్ల ప్రజలకు ప్రభుత్వం చేసే పనులపై అవగాహన పెరుగుతుందని అన్నారు. అవినీతిని తగ్గించడానికి, ప్రభుత్వ నిధులు సరైన రీతిలో వినియోగం జరుగుతున్నాయో తెలుసుకోవడానికి ఈ చట్టం ఎంతో ఉపయోగకరమని వివరించారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఇలాంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండటం అవసరమని సూచించారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించడం ఎన్.ఎస్.ఎస్. ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సమాచార హక్కు చట్టం గురించి తెలిసిన ప్రతి విద్యార్థి, సమాజంలో పారదర్శకత కోసం ఒక మార్పు తీసుకురాగలడని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.






## వసతి గృహాలకు వంట సామాగ్రి పంపిణీ

భద్రాచలం ప్రభాతవార్త :



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంతోపాటు సమయానుకూలంగా వంట చేసి పెట్టడానికి వంట సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జి. అశోక్ అన్నారు. గురువారం భద్రాచలం పట్టణంలోని పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 పీఎంహెచ్ హాస్టల్లో చదువుతున్న 3023 మంది విద్యార్థులకు వంటకు సంబంధించిన సామాగ్రితో పాటు ప్లేటు మరియు గ్లాసు, స్నాక్స్ తినే బౌల్ ఒక్కొక్క విద్యార్థికి అందించడం జరిగిందని, పీఎంహెచ్ వసతి గృహాలలో వంటలు చేయడానికి ఐరన్ గ్యాస్ పోయి 16 కేజీల పప్పు తయారుచేసే ప్రెషర్ కుక్కర్ సంబంధిత పీఎంహెచ్ వార్డెన్లకు అందించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏటీడీవో భారతీదేవి, వార్డెన్లు మరియు డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది వెంకటరమణ, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు స్థానాలు కేటాయించండి

**- భద్రాచలం ఎమ్మెల్యేకు బీసీ ఐక్య వేదిక సంఘం వినతి**



భద్రాచలం టౌన్ ప్రభాత వార్త : భద్రాచలం బిసి ఐక్యవేదిక తరపు నుండి ఎంతో కాలంగా భద్రాచలం పట్టణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, 32 బిసి కులాల కమిటీతో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ క్రమంలో స్థానిక ఎన్నికల వచ్చిన సందర్భంగా ఖిబిసి ఐక్య వేదికఖి నుండి పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న ఈ సందర్భంగా 2 ఎంపిటిలు అనగా 8, 10 వార్డులు మాకు ఇప్పించగలరని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు బీసీ ఐక్య వేదిక సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. గ్రామ బీసీ ఐక్య వేదిక సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా పంచాయితీ వార్డులకు సంబంధించి ఒక 6 జనరల్ వార్డులు మాకు కావాలని, దీనికి మీరు అంగీకరించినట్లయితే బిసి ఐక్యవేదిక భద్రాచలం కమిటీ మీరు నిలబెట్టే అభ్యర్థుల గెలుపునకు కృషి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మీరు మాకు అవకాశం కల్పించనట్లయితే మేము స్వతంత్రంగా పోటీ చేసేందుకు ఆలోచన చేయనున్నట్లు విన్నవిం చారు.

# నాకు సంబంధం లేని అంశాల్లో లాగి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు

**- ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తా**

**- పరుచూరి రవీంద్రబాబు**

చర్ల ప్రభాతవార్త : మంగళవారం ఒక వ్యక్తి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి నాపై లేనిపోని ఆరోపణలను చేసాడని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని పరుచూరి రవీంద్రబాబు గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. భద్రాచలం ఎమ్మెల్యే పి ఎ నవాబు పేరుతో నా పేరు ముడిపెట్టి ఫిర్యాదు చేయడం కచ్చితంగా తప్పుడు ఆరోపణేనని, బ్లాక్ మెయిల్ చేయడమేనని పేర్కొన్నారు. ఆర్ కొత్తగూడెం దానవాయిపేట తేగడ గ్రామాలలోని ఇసుక సొసైటీలకు గాని నాకు ఎటువంటి సంబంధం లేదని, అదేవిధంగా ఎమ్మెల్యే పి ఏ నవాబుకు నాకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని పరిచయం లేదని తెలిపారు. నాపై ఆరోపణలు చేసిన వ్యక్తికి, నవాబుకు మధ్య ఆర్థికపరమైన విషయాలు, ఘర్షణలు ఉంటే వారు ఇరువురు తేల్చుకోవాలి తప్ప ఎటువంటి సంబంధం లేని నా పేరును ఇరికించి బ్లాక్మెయిల్ దందాకు పాల్పడవద్దని పేర్కొన్నారు. నాపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ వాట్సాప్ లలో పలువురికి నా గురించి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్న వ్యక్తిపై పోలీస్, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నానని, నాకు తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలకు డిమాండ్ చేస్తూ న్యాయపరంగా కోర్టుకు వెళ్తానని పేర్కొన్నారు.

## జనరల్ స్థానాలలో ఎస్సీలకు రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలి

**- ముద్దా పిచ్చయ్య**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త : రాజ్యాంగం ఎస్సీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే భద్రాచలం స్థానిక సంస్థల ఎన్నికలలో భద్రాచలం పట్టణంలో ఎస్సీలు లేనట్లుగా ఒక్క రిజర్వేషన్ స్థానం లేకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య గురువారం ప్రకటన ద్వారా వాపోయారు. భద్రాచలం స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారులు రాజకీయ పార్టీలు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన ఎస్సీలకు రాజకీయ రిజర్వేషన్లు ఎందుకు నిరాకరించారని ప్రశ్నించారు. పట్టణంలోనే ప్రతి ఎంపీటీసీ వార్డులలో షెడ్యూల్ కులాల ఓటర్లు ఉన్నా కానీ ఈ ఎన్నికలలో రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వకపోవడం దారుణమని దుయ్యబట్టారు. పట్టణంలోని ఎంపీటీసీ జనరల్ స్థానాలలో రాజకీయ పార్టీలు అందరూ షెడ్యూల్ కులాలకు చెందిన వారికి ఒక స్థానం కావాలని కోరుతూ డిమాండ్ చేశారు. జనరల్ స్థానాలలో ఏ కులం వారైనా పోటీ చేయవచ్చునని, స్థానిక సంస్థల ఎన్నికలలో జనరల్ స్థానాల్లో కచ్చితంగా ఒక స్థానం ఎస్సీలకు కేటాయించాలని అన్ని పార్టీలను విజ్ఞప్తి చేశారు. అలా జరగని పక్షంలో పట్టణంలో ఉన్న ఎస్సీ లందరూ ఇండిపెండెంట్ గా జనర ల్ స్థానాల్లో పోటీచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ లకి సీటు ఇవ్వని రాజకీయ పార్టీలను ఎండగట్టాలని, ఏ రాజకీయ పార్టీ అయితే జనరల్ స్థానాలలో ఎస్సీలకు స్థానం కల్పిస్తుందోఆ రాజకీయ పార్టీకి ఎస్సీలు అండగా ఉండాలని కోరారు.

## దుమ్ముగూడెం 8 నామినేషన్లు దాఖలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త: దుమ్ముగూడెం మండలంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 8 మంది అభ్యర్థులు ఎంపీటీసీ స్థానాలకు గాను 8 నామినేషన్లను దాఖలు గురువారం చేశారు. దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు ఏర్పాటు చేసిన ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, అందులో సీపీఎంకు చెందిన ఐదుగురు లక్ష్మీనగరం, దుమ్ముగూడెం, మారాయిగూడెం, ప్రగల్లపల్లి, చిన్ననల్లబల్లి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దఖాలు చేయగా.. సీపీఐ నుండి నర్సపురంకు, బీఆర్ఎస్ పార్టీ నర్స పురం, తూరుబాక ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లను దఖాలు చేశారు.




## సైబర్ నేరాలపట్ల అప్రమత్తముగా ఉండాలి

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త: వెంకటాపురం మండల కేంద్రం లో నీ శివాలయం లో షి టీం ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహనా కలిపించారు ప్రస్తుతం నేరలా బారిన పడి చాలా మంది నష్ట పోయారని ములుగు జిల్లా ఎస్ పి శబరిష్ ఆదేశాల మేరకు అవగాహనా కలిపిస్తున్నట్లు షి టీం సభ్యులు తెలిపారు ఫైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కు కాల్ చేయాలని తద్వారా డబ్బులను తిరిగి పొందవచ్చునని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాంటి ఫోన్ కాల్లకు స్పందించకూడదని తెలిపారు. మైనర్లకు పెళ్లిళ్ల చేస్తే 100 కు కాల్ చేసి తెలపాలని. డిజిటల్ అరెస్ట్ గురించి వివరించినారు. మహిళలపై ఇవిటీజింగ్ జరిగితే 181 కాల్ చేసి తెలపాలని పేర్కొన్నారు. షీ టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సమూలాల్. కానిస్టేబుల్ బాలకృష్ణ. మేరాజ్. స్వాతి. పాల్గొన్నారు



# ఐ లవ్ సెంట్రల్ వర్క్ షాప్ లోగో శిల్పం ఆవిష్కరణ..

**- ఆవిష్కరించిన సింగరేణి డైరెక్టర్ ఎం.తిరుమలరావు**

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):





సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ సెంట్రల్ వర్క్ షాప్ లో స్టీల్ మెట్లను, ఐ లవ్ సెంట్రల్ వర్క్ షాప్ లోగో శిల్పాన్ని సింగరేణి డైరెక్టర్ (ఈ ఎం) ఎం.తిరుమల రావు ఆవిష్కరించారు. ఈ సందర్భముగా సింగరేణి డైరెక్టర్ మాట్లాడుతూ... సెంట్రల్ వర్క్ షాప్ లో రూపొందించే వివిధ రకాల పరికరాలు సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి , ఉత్పాదకతలో ముఖ్య పాత్ర వహిస్తున్నాయని, పెద్ద కంపెనీలు సైతం చేయలేము అనే యంత్ర పరికరాలను కూడా మన సెంట్రల్ వర్క్ షాప్ లో రూపొందిస్తున్నామని అన్నారు. జీఎం(ఈ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు దిశా నిర్దేశం లో , ఉద్యోగులు సమిష్టి కృషితో నష్టాలలో ఉన్న సెంట్రల్ వర్క్ షాప్ ను లాభాల బాటలోకి తీసుకువచ్చారని, ఇదే విధముగా ప్రతి ఏడాది సెంట్రల్ వర్క్ షాప్ లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరిన్ని యంత్ర పరికరాలను రూపొందించాలని తెలిపారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ నిర్దేశకత్వంలో భవిష్యత్తులో కంపెనీ అభివృద్ధికి బొగ్గు పై మాత్రమే ఆధారపడకుండా థర్మల్ పవర్, సోలార్ పవర్, క్రిటికల్ మినరల్స్ రంగాలలో, బంగారు గనులలో అన్వేషణలో కూడా ముందుకు తీసుకువెళ్తున్నారని, అదే విధముగా మనమందరం కూడా ప్రస్తుత పోటీ ప్రపంచం లో ఉత్పత్తి వ్యయం తగ్గించి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని మరియు యంత్ర పరికరాలను రూపొందించాలని తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగముగా సెంట్రల్ వర్క్ షాప్ ప్రాంగణం లో డైరెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమములో సింగరేణి జీఎం (ఈ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, ఏజీఎం(ఈ ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, గుర్తింపు సంఘం (ఏఐటీయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, ఎస్ఈ(ఈ ఎం) జి.ఉమా మహేశ్వర రావు, పిట్ సెక్రటరీలు ఎన్. రామ్ శేఖర్, కే.వరమేష్, అధికారులు, ఉద్యోగులు, అప్రెంటిస్ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజీఎం (ఫైనాన్స్) కే.హన సుమలతకు సన్మానం

**- పాల్గొన్న ఏరియా జీఎం శాలేం రాజు**

రుద్రంపూర్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గురువారం కొత్తగూడెం ఏరియా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఏజీఎంగా విధులు నిర్వహిస్తూ ఆగష్టు 31న పదవీవిరమణ పొందిన కే. హన సుమలతను కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్ఛం, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కే. హన సుమలత సింగరేణి ఫైనాన్స్ విభాగములో చేసిన సేవలను గుర్తుచేసుకొని, ఆమె తన దగ్గరకు వచ్చిన ఫైల్ ను క్షుణ్ణంగా చదివి, పరిశీలించిన తరువాతే ప్రతి ఫైల్ క్లియర్ చేసే వారని, తన దగ్గర క్లియర్ అయిన ఫైల్ క్లియర్ కాకుండా మరలా తిరిగి వచ్చిన సందర్భాలు చాలా తక్కువ అని ఈ సందర్భంగా వారు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎంతో పాటు, ఎస్ఓటు జీఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజీఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజీఎం (ఐఈ) ఎన్.యోహాన్, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం శ్రీ రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, ఇతర విభాగాధిపతులు, అధికారులు జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శక పరిపాలన కోసం ప్రభావవంతంగా ఆర్‌టీఐ చట్టం అమలు కావాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్**

కొత్తగూడెం, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):



తెలంగాణ సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఆర్‌టీఐ 2025 విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ వేడుకలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ జిల్లా అధికారులతో కలిసి వీక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .. సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పరిపాలన అందించేందుకు కీలక సాధనం. ప్రజల అభ్యర్థనలపై సమాచారం త్వరితగతిన, సమగ్రంగా అందించాలనే దిశగా ప్రతి అధికారి కృషి చేయాలి అని అన్నారు. ఆర్‌టీఐ చట్టం ద్వారా సమాచారాన్ని వేగంగా, నిష్పాక్షి కంగా అందించాలనే సంకల్పంతో జిల్లా అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ డి ఓ సి కార్యాలయం నుంచి సిపిఓ సంజీవరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి , డి సి ఓ రుక్మిణి, ఏడి ఫిషరీస్ ఇంతియాజ్ ఖాన్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, పౌరసరఫరాల మేనేజర్ త్రినాథ్ బాబు, భూగర్భ జలాల శాఖ అధికారి రమేష్, పరిశ్రమల శాఖ మేనేజర్,

# సైడ్ డ్రైనేజీ లేక రోడ్డుపై మురికి నీరు

**- నీటి నిల్వలతో ప్రజల ఇబ్బందులు పట్టించుకోని జిపి అధికారులు**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 9:



ఏటూరునాగారం మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలోని పోచమ్మ గుడికి వెళ్లే ప్రధాన రహదారి పై సైడ్ డ్రైనేజీలు లేక రెండు, మూడు వార్డులకు చెందిన మురికి నీరు సీసీ రోడ్డుపై నిల్వ ఉండడంతో బాటసారులు , ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఆ ప్రాంతవాసులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. రోడ్డుపై నీటి నిలువతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీలో ట్రాక్టర్ లేదనే సాకుతో గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడనే వదిలివేస్తూ, గ్రామంలో సంత జరిగిన మరుసటి రోజు ప్రైవేటు ట్రాక్టర్ కు వెయ్యి రూపాయలు చెల్లించి చెత్తను తరలిస్తూ మమ అంటున్నారని, పారిశుద్ధ్య కార్మికులు నామమాత్రము పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .వెంటనే అధికారులు స్పందించి రోడ్డుకు సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేసి నీటి నిల్వలు లేకుండా చూడాలని, గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# విప్లవాన్ని యువతకు పరిచయం చేసిన వీరుడు చేగువేరా..

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



గెరిల్లా పోరాట యోధుడు చేగువేరాను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం 58వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చేగువేరా చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సామ్రాజ్యవాదం పెట్టుబడి దారి వర్గ దోపిడీ నుంచి ప్రజలను విముక్తి చేయాలని జీవించినంత కాలం పరితపించేవారు చే. అంతర్జాతీయ శ్రామిక వర్గ పోరాటాలకు ఊపిరిలుదిన చే. ఇందుకు గెరిల్లా సాయుధ పోరాటమే మార్గంగా ఎంచుకున్నాడని అన్నారు. బొలీవియా సైనిక నియంతకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రాణాలర్పించిన చే యువతకు ఆదర్శం కావాలని, శ్రామిక వర్గ ప్రజల పట్ల శ్రమ దోపిడీ పట్ల చైతన్యవంతమైన నాయకులుగా యువకులుగా సమాజాన్ని అధ్యయనం చేయాలని చే నిరంతర పోరాట స్ఫూర్తిని పూనికిపుచ్చుకొని చే ఆశయ సాధనకు కృషి చేయాలని అజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్ కళ్యాణి వనిత పూజిత సింధు మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండా ఇంటర్ లింకింగ్ వ్యవస్థ

**- నాణ్యమైన విద్యుత్ సరఫరా దిశగా ప్రత్యామ్నాయ లైన్లు**

కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాలో భాగంగా ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ (ప్రత్యామ్నాయ లైన్లు) ను ఏర్పాటు చేశామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. 33 కే వీ ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ అనగా ఒక 33/11కే వీ సబ్ స్టేషన్ నుండి మరొక 33/11కే వీ సబ్ స్టేషన్ కు, అలాగే ఒక 33/11కే వీ సబ్ స్టేషన్ నుండి మరొక 132/33కే వీ సబ్ స్టేషన్ కు, ఇదే విధంగా 33కే వీ లైన్ నుండి మరొక 33కే వీ లైన్ కు మధ్య అనుసంధానంగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడం జరుగుతుందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో, మెయింటెనెన్స్ సమయంలో, ఇతర కారణాల చేత ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన/నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధిలోగల 33/11 కే వీ ఇంటర్ లింక్ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా అందించడమని పేర్కొన్నారు. దీనివలన విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు జరగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు వీలు కలుగుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి 7733/11కెవి సబ్‌స్టేషన్లలో, 2133 కెవి లైన్లలో ఇంటర్ లింకింగ్ వ్యవస్థను చేపట్టడం జరిగిందని ఇంకను 3 33/11కెవి సబ్ స్టేషన్లు, 3 33కే వీ లైన్లు లను గుర్తించి వాటిని ఏర్పాటు చేయుటకు తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తదనుగుణంగా 11కెవి ఇంటర్ లింకింగ్ లైన్లలో ఇప్పటివరకు 8 ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించే దిశగా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు .

## పిడుగుపాటు బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, అంజి

- మూకమామిడి గ్రామంలో దెబ్బతిన్న ఇంటిని పరిశీలన..
- ప్రభుత్వ సహాయం కోసం రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి



ములకలపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటుకు గురై దెబ్బతిన్న ఇంటిని మరియు గృహోపకరణాలను ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి శుక్రవారం పరామర్శించారు.ప్రమాదం జరిగిన ఇంటిని, కాలిపోయిన వస్తువులను వారు పరిశీలించి, నష్టపోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రమాద తీవ్రతపై ఆరా తీసిన అనంతరం, కాంగ్రెస్ నాయకులు స్థానిక రెవెన్యూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ఘటనలో జరిగిన నష్టానికి సంబంధించిన పూర్తి నివేదికలు (రిపోర్టులు) వెంటనే తయారు చేయాలని, తద్వారా బాధితులకు ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మూకమామిడి మాజీ ఎంపీటీసీ తాటి తులసి, కాంగ్రెస్ నాయకులు అనంతల సత్యనారాయణ, తమ్మిశెట్టి శ్రీను, తాటి భద్రం, అశ్వారావుపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్ స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండో రోజు హోరా హోరీగా...

- ముగిసిన పాఠశాలల క్రీడా పోటీలు...
- బహుమతులు అందజేసిన డిఇఓ, డివైఎస్ఓలు

కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:





స్థానిక ప్రకాశం స్టేడియంలో గత రెండు రోజులుగా జరుగుతున్నా 69వ పాఠశాలల ఎస్ జి ఎఫ్ జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ గురువారం ముగిసాయి. 69వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాఠశాలల క్రీడా పోటీల్లో... అండర్ 17 బాలుర విభాగం లో కబడ్డీ... మొదటి బహుమతి ఇల్లందు, ద్వితీయ స్థానం అశ్వారావుపేట, తృతీయ స్థానం కొత్తగూడెం జోన్లు దక్కించుకున్నాయి. అదేవిధంగా ఖోఖో క్రీడలో ప్రథమ బహుమతి అశ్వారావుపేట, ద్వితీయ బహుమతి కొత్తగూడెం, తృతీయ బహుమతి పాల్వంచ జోన్లు దక్కించుకోగా, వాలీబాల్ క్రీడలో పాల్వంచ ప్రథమ బహుమతి, ఇల్లందు ద్వితీయ బహుమతి, కొత్తగూడెం తృతీయ బహుమతులు దక్కించుకున్నాయి. అండర్ 17 బాలికల విభాగంలో...కబడ్డీ క్రీడలో ఇల్లందు ప్రథమ బహుమతిని, అశ్వారావుపేట ద్వితీయ బహుమతిని, భద్రాచలం తృతీయ బహుమతిని, ఖో ఖో క్రీడలో భద్రాచలం ప్రథమ బహుమతిని, అశ్వారావుపేట ద్వితీయ బహుమతిని, ఇల్లందు తృతీయ బహుమతిని దక్కించుకున్నాయి. వాలీబాల్ క్రీడలో ప్రథమ బహుమతి ని అశ్వారావుపేట ద్వితీయ బహుమతి ఇల్లందు తృతీయ బహుమతి భద్రాచలం దక్కించుకున్నాయి.. అండర్ 14 బాలుర విభాగంలో... కబడ్డీ క్రీడలో పాల్వంచ మొదటి బహుమతి, అశ్వారావుపేట ద్వితీయ బహుమతి , పినపాక తృతీయ బహుమతి.... ఖో. ఖో. విభాగంలో అశ్వారావుపేట మొదటి బహుమతి, పాల్వంచ ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి దక్కించుకున్నాయి. వాలీబాల్ లో పాల్వంచ మొదటి బహుమతి, ఇల్లందు ద్వితీయ బహుమతి, కొత్తగూడెం జోన్లు తృతీయ బహుమతి దక్కించుకున్నాయి. అదేవిధంగా అండర్ 14 బాలికల విభాగంలో... వాలీబాల్ క్రీడలో ప్రథమ బహుమతిని, పాల్వంచ ద్వితీయ బహుమతిని, అశ్వారావుపేట తృతీయ బహుమతి ఇల్లందు జోన్లు దక్కించుకోగా, బాలికల కబడ్డీ క్రీడలో ప్రథమ బహుమతిని ఇల్లందు ద్వితీయ బహుమతి పాల్వంచ తృతీయ బహుమతి అశ్వారావుపేట దక్కించుకోగా, ఖో ఖో క్రీడలో ప్రథమ బహుమతిని ఇల్లందు, ద్వితీయ బహుమతిని భద్రాచలం తృతీయ బహుమతి ని అశ్వారావుపేట జోన్లు దక్కించుకోవడం జరిగినది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి డిఇఓ నాగలక్ష్మి మ, డి వై ఎస్ ఓ పరంధామ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులైన సీత,సుజాత, బుగ్గ వెంకటేశ్వర్లు, భావ్ సింగ్ లక్ష్మణ్,శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# జాతరకు అయినా జలగలంచ రోడ్డుకు మోక్షం.కలిగేనా,,?

- జాతర సమీపిస్తున్నా పట్టించుకోని అధికారులు
- బోల్తాపడుతున్న ఇసుక లారీలు ఇతరవాహనాలు..
- తు తు మంత్రంగా పనులు చేసే వదిలేసే

మేడారం ప్రభాతవార్త :


జాతరకు అయినా జలగలంచరోడ్డుకు మోక్షం కలిగేనా?అని ప్రయణికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవాల వర్షాలు కురిసి వంతెన భాగం సగానికి కొట్టుకు పోయింది. దానిని పట్టించుకునే నాథుడె కరువైనారనె ఆరోపనలు వస్తున్నాయి. జిల్లాకేంద్రానికి వెల్లెప్రదాన రోడ్డు, వాహనాల రద్దీబాగా ఉంటుంది. వేగంగా వచ్చెవాహనాలు అదుపుతప్పితె వాగులొ పడవల్సిందె, జిల్లాకలెక్టర్ ,ఇతర ఉన్నాతాదికారులు ఈరోడ్డుమీదనుంచె వెల్లుతుంటారు. మంత్రులు కూడా ఇటువైపునే ప్రయణిస్తున్నారు. ఇదిలా ఉండగా మేడారం మహాజాతర సమీపిస్తుంది. వాహనాలు రాకపోకలు బాగా ఉంటాయి. వంతెనకు గలరోడ్డును శాశ్వతంగా ఉండునట్లు చేపిద్దామనె పట్టింపు లేకుండాపోయిందని విమర్శ లు వస్తున్నాయి. సంబందిత శాఖ అధికారులు చూసినప్పటికి చీమకుట్టినట్లు కూడలేకపోవడం దురదృష్టకరంగా ఉందంటున్నారు. ఏకాంట్రాక్టర్ కూడ పనులు చేసెందుకు ముందుకు రావడం లేదు. సంబందిత శాఖ అధికారులు నిధులు లేవంటున్నారని తెలిపారు. గతంలో తాడ్వాయికి చెందిన ఓ వ్యక్తి ఎనిమిది దపాలుగా అధికారులు చెప్పితె మరమ్మత్తులు చేశారు. అప్పటిడబ్బులే ఇప్పటికి రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటవడ్డీలకు తెచ్చిలక్షలాదిరూపాయలు పనులు చేపిస్తె అధికారులు డబ్బులు లేవనిరి. ప్రభుత్వం ఇంకాబిల్లులు చేయలేదని తెలిపెను, కనీసంఇప్పడైనా ప్రభుత్వం పట్టించుకోని జలగలంచ రోడ్డును శాశ్వత పనులుచేయించాలని కోరుతున్నారు. ఒక వాహనం బోల్తాపడితె ఇరువైపుల కిలోమీటర్ల దాకవాహనాలు నిలిచిపోతున్నాయి. రాత్రిసమయం అయితె అడవిలొ ప్రయణికులు అవస్థలు పడవలసిందె అంటున్నారు.




## బీసీ రిజర్వేషన్ అంతా బోగస్...

- ఓడిపోతామనే సీఎం బీసీ డ్రామా మొదలుపెట్టాడు
- మోసపూరిత జీఓ నెంబర్ 9పై హైకోర్టు స్టేతో అయోమయంలో బీసీలు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాంపెల్లి కనకేష్ పటేల్

పాల్వంచ టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికల ముందు 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో అలవి కాని బోగస్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిన నేపథ్యంలో కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి అప్పటినుండి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఘోరంగా ఓడిపోతామన్న ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి బీసీ రిజర్వేషన్ ను తెరమీదకు తెచ్చి ఆర్భాటంగా జీవో నెంబర్ 9 ద్వారా రాజ్యాంగానికి విరుద్ధంగా బీసి రిజర్వేషన్లు చేశారని కాంపెల్లి కనకేష్ పటేల్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ లపై చిత్తశుద్ధి లేదని జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరా బాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు ప్రచారం చేసి చట్టం ముందు బోర్లా పడిందని, తెలంగాణ సమాజం స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని ముందే ఊహించిందని, బిసి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ తప్పుడు జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే 21 నెలలు వృధా చేసిందని, కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే డ్రామాలు ఆపి ప్రతిపక్ష పార్టీలతో పాటు బీసీ సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎలక్షన్లు సజావుగా జరిగేలా ఆలోచన చేయాలని, రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు.

## అయోమయంలో బీసీలు...

- ఇదంతా సీఎం హైడ్రామా : కొట్టి

లక్ష్మీ మ్దేవిపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



అమలుకానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఘోరంగా ఓడిపోతామన్న ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ను తెరమీదకు తెచ్చిందని లక్ష్మి మ్దేవిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ లపై చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు ప్రచారం చేసి చట్టం ముందు బోర్లా పడిందని, తెలంగాణ సమాజం ఎలక్షన్లు జరగవని ముందే ఊహించిందని, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ నకిలీ జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే రెండు సంవత్సరాలు వృధా చేసిందని, కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే డ్రామాలు ఆపి ప్రతిపక్ష పార్టీలతో పాటు బీసీ సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎలక్షన్లు సజావుగా జరిగేలా ఆలోచన చేయాలని, రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే బిఆర్ఎస్ చూస్తూ పార్టీ ఊరుకోదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం

# చింతకానిలో సీపీఐ పార్టీ సత్తా చాటాలి

- 6 ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో పోటీ
- సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు



**చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 9:**

చింతకాని మండలంలో సీపీఐ పూర్వ వైభవం చాటాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. గురువారం చింతకానిమండల సీపీఐ పార్టీ కార్యాలయంలో పదిమల వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగిన మండల సమితి సమావేశంలో భాగం హేమంతరావు మాట్లాడుతూ సీపీఐ కాంగ్రెస్ పొత్తుకు సిద్దంగా ఉందన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. నాగిలిగొండ, నేరడ, కొదుమూరు, రామకృష్ణాపురం, ప్రొద్దుటూరు, చిన్నమండవ ఎంపీటీసీ స్థానాలతో పాటు జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసేందుకు స్థానిక నాయకత్వం సిద్ధంగా ఉండాలని సూచించారు. సీపీఐ జడ్పీటీసీ అభ్యర్థిగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు, రాఘవాపవపురం మాజీ సర్పంచ్ కొండవర్తి గోవిందరావును మండల కౌన్సిల్ ఏకగ్రీవంగా ప్రతిపాదించింది. పార్టీ నిర్ణయం మేరకు స్థానిక నాయకత్వం ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, కూచివపుడి రవి, పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు మార్గం శ్రీను, అబ్బూరి మహేష్, జిల్లా సమితి సభ్యులు రాసాల మోహన్ రావు, కన్నెబోయిన విజయమ్మ, నాయకులు దొబ్బల వెంగళరావు, గోగుల ఆది, కొల్లి రవి, పగిడిపల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు స్టేతో బీసీలకు న్యాయాన్యాయం

- వనంవారి కిష్టాపురంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
- తుపాకుల యలగొండస్వామి ఆవేదన



**ప్రభాతవార్త, ముదిగొండ:**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోపై హైకోర్టు స్టే విధించడం నేపథ్యంలో, బీసీ సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముదిగొండ సొసైటీ చైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తుపాకుల యలగొండస్వామి ఆధ్వర్యంలో వనంవారి కిష్టాపురంలో గురువారం కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా సామాజికంగా పీడితులుగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అందజేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడ్డ బీసీలకు రిజర్వేషన్‌లు ఒక రకంగా అండగా నిలిచాయన్నారు. అయితే హైకోర్టు స్టేతో ఈ న్యాయం రద్దుకావడం బాధాకరమని, ఇది బీసీల న్యాయమైన హక్కులను కాలరాసే చర్యగా అభివర్ణించారు. "నోటికాడికి వచ్చిన రిజర్వేషన్ ఫలితాలను కోర్టు స్టేతో దూరం చేయడం అన్యాయం. ఇది సామాజిక న్యాయానికి ఎదురుదెబ్బ. బీసీల ఐక్యతతోనే ఈ కుట్రలకు ప్రతిఉత్తరం చెప్పాలి" అని తుపాకుల యలగొండస్వామి స్పష్టం చేశారు. బీసీలకు సముచిత ప్రాతినిధ్యం లభించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొందరు శక్తులు కోర్టుల ద్వారా అడ్డుకోవడం బాధాకరమని, ప్రజాస్వామ్యంలో ఇది అనుచితమని వ్యాఖ్యానించారు. ఇకపై బీసీ సంఘం బలంగా స్పందించి, రిజర్వేషన్‌ను చట్టబద్ధంగా అమలుచేయించేందుకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

# ధాన్యం రైతుల కోసం డ్రయింగ్ మిషన్ కోనుగోలు

- ఏఎంసీ చైర్మన్ బండారు



**మధిర అక్టోబర్ 9 ప్రభాతవార్త :**

ధాన్యం రైతుల ఉపయోగం కోసం మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ధాన్యం డ్రైయింగ్ మిషన్ ను కొనుగోలు చేయడం జరిగిందని చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. గురువారం మార్కెట్ యార్డ్ నందు డ్రయింగ్ యంత్రాన్ని ఇండస్ట్రీ యజమానితో కలిసి డ్రయింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సౌకర్యవంతంగా ఉండేందుకు మధిర మార్కెట్ కమిటీ సివిల్ సప్లై ఆదేశాలతో డ్రయింగ్ మిషన్(ధాన్యం ఆరుదల చేయు యంత్రం) కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు హార్వెస్ట్ చేసిన ధాన్యం కళ్ళాల్లో లేదా రోడ్లపై ఎండపెట్టు విధానం కొనసాగుతుందనీ దీనివల్ల రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయనీ, అంతే కాకుండా వర్షం వచ్చి ధాన్యం తడిసి రైతులకు నష్టం జరుగుతున్న పరిస్థితులను అధిగమించేందుకు ఈ యంత్రం దోహదపడుతుందని అన్నారు. ఇకనుంచి పచ్చి ధాన్యం (వడ్లు)డైరెక్ట్ గా డ్రియింగ్ మిషన్ ద్వారా కేవలం మూడు గంటల సమయంలో ఆరుదలు చేసి కాటా వేసి అమ్ముకునే విధంగా రైతులకు ఇబ్బంది లేకుండా ఈ యంత్రం ఉపయోగపడుతుందని బండారు అన్నారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి కే. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఐలూరు సత్యనారాయణ రెడ్డి, పీసీసీ సభ్యులు శీలం ప్రతాప రెడ్డి తదితరులు ఉన్నారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి రాజ్యాంగంపై దాడే

- చేగువేరా స్ఫూర్తితో మతోన్మాద ధోరణులకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి: పిడిఎస్‌యు పిలుపు



**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 9 ప్రభాతవార్త:**

ప్రపంచ యువతకు స్ఫూర్తినిచ్చిన విప్లవకారుడు ఎర్నెస్టో చేగువేరా వర్ధంతి సందర్భంగా పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో విప్లవ చైతన్యంతో నిండిన స్ఫూర్తితో చెగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి భారతదేశం చేగువేరా చూపిన దారిని భవిష్యత్తుతరాలకు అవసరమని అన్నారు. మతం, కులం, భాష పేరిట దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్న శక్తులు సామ్రాజ్యవాద బానిసత్వానికి దారితీస్తున్నాయి. ముఖ్యంగా సంఘ పరివార్ శక్తులు మత ముసుగులో అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి, ఒక దళిత వర్గానికి చెందిన న్యాయవేత్తపై బూటుతో దాడి చేయడం అత్యంత అమానుషం, రాజ్యాంగంపై జరిగిన దాడి," అని పేర్కొన్నారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న అసహన, దళిత వ్యతిరేక, మతోన్మాద ధోరణులను ప్రతిబింబిస్తోందని తెలిపారు. "ఇలాంటి అగ్రకుల అహంకార దాడులు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే ప్రమాదంతో కూడుకున్నవి. బిఆర్ గవాయ్‌పై దాడి చేయడం అంటే భారత రాజ్యాంగ విలువలను అవమానించడం," అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ జిల్లా నాయకులు సురేష్, అన్వేష్, హరిచంద్ర, అశోక్, శ్రీను, శ్రీకాంత్, నరేందర్, కోటేష్ , లక్ష్మణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం టిఆర్ఎస్ మధ్య కుదిరిన ఒప్పందం

**మధిర అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ సిపిఎం పార్టీల మధ్య పొత్తుల అవగాహన చర్చలు ఫలించాయి. మధిర నియోజకవర్గంలో ఇరు పార్టీలు గడిచిన కొద్ది రోజులుగా పార్టీల అగ్రనాయకత్వాలతో సమాలోచనలు అనంతరం స్థానిక పొత్తుల ప్రక్రియపై ఏకగ్రీవ అభిప్రాయంతో ఎన్నికల బరిలోకి దిగాలని సిద్ధమయ్యాయి. దీనిలో భాగంగా మధిర మండలంలో ఉన్న 12 ఎంపీటీసీలు గాను టిఆర్ఎస్ 10 ఎంపీటీసీలుసిపిఎం పార్టీ మల్లారం ఖమ్మంపాడు పోటీ చేసేందుకు, మండల పరిషత్ నందు కో ఆప్షన్ ఇచ్చేందుకు రెండు పార్టీలు నాయకత్వం ఏకగ్రీవ అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి. అలాగే బోనకల్ చింతకాని మండలాల్లో కూడా పార్టీల మధ్య సానుకూల అంగీకారం కుదరడంతో ఎంపీపీ స్థానాలపై సిపిఎం పార్టీ జెడ్పిటిసి స్థానాలపై టిఆర్ఎస్ పార్టీ అవగాహన చేసుకున్నాయి. ఎర్రుపాలెం బోనకల్ మండలాల పరిధిలో చర్చలు గురువారం సాయంత్రానికి ఒక కొలిక్కి రావడం జరుగుతుందని ఇరు పార్టీల నాయకత్వాలు వెల్లడించాయి. పొత్తుల నేపథ్యంలో శుక్ర శనివారాల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసిన నాయకులు హైకోర్టు స్టే విధించడం ఎన్నికల ప్రక్రియ నిలిచిపోవడంతో జరగబోయే ఎన్నికల్లో అవగాహన కొనసాగుతుందన్న అభిప్రాయాన్ని ఇరు పార్టీలు వెల్లడించాయి.

# ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం

- రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌కు ఎంపికైన ఎడవల్లి విద్యార్థిని

**ప్రభాతవార్త, ముదిగొండ:**



కాస్యంగారెడ్డి జిల్లా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో అక్టోబర్ 10, 11, 12 తేదీల్లో జరగనున్న అండర్19 బాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కి ఖమ్మం జిల్లా నుండి బెల్లంకొండ కావ్య ఎంపికైందని ఎడవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయినీ శ్రీమతి నాగమణి తెలిపారు. కావ్య ప్రస్తుతం అదే పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. క్రీడాప్రతిభతో ముందుకు సాగుతున్న కావ్య ఇప్పటికే గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగు విభాగంలో పాల్గొనడం, అలాగే జూనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకోవడం వంటి గౌరవనీయమైన విజయాలు సాధించింది. ఆమె శ్రమ, పట్టుదల, క్రీడాపై ఉన్న ఆసక్తి ఈ విజయానికి కారణమని ప్రధానోపాధ్యాయినీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయినీ నాగమణి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు నరసింహారావు మరియు ఇతర అధ్యాపకులు కావ్యను ప్రత్యేకంగా అభినందించారు. "మానవ వికాసానికి క్రీడలు కీలకం, కావ్య లాంటి విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి వెలిసినప్పుడు అది అందరికీ ప్రేరణగా నిలుస్తుంది," అని వారు పేర్కొన్నారు. శ్రీజ గ్రామీణ ప్రాంత యువతి అందరికీ ఆదర్శంగా నిలిచినందుకు తమ తల్లిదండ్రులు మండల ప్రజలు తమను అభినందించారు.

# ఊరించి... ఉసూరుమనిపించి...

- హైకోర్టు స్టేతో విస్తుబోయిన ఆశావాహులు
- అస్త్ర శ్స్త్రాలను సిద్ధం చేసుకున్న అభ్యర్థులు
- ఆఖరి దశలో ఆగిన ఎన్నికలు అయ్యో రామా...
- మళ్ళీ పాత కథే
- అభివృద్ధి లేక అయోమయంలో ప్రజలు




**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :**

అశ్వాపురం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీలు సన్నద్ధమై వరుస సమావేశాలతో ఎన్నికల్లో సమరానికి సిద్ధమైన నేపథ్యంలో హఠాత్తుగా వచ్చిన హైకోర్టు స్టేతో ఆశావాహులు అభ్యర్థులు పార్టీల నాయకులు విస్తుపోయారు. దాదాపు సంవత్సరన్నర కాలంగా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావాలన్న వారి ఆశలు అడియాశలు అయ్యాయి. మండలంలోని జడ్పిటిసి ఎంపీటీసీ ఎంపీపీ ఎన్నికలకు నూతనంగా రిజర్వేషన్లు ప్రభుత్వం ప్రకటించడంతో రాకరాక వచ్చిన అవకాశాలను పలు పార్టీలలో ఉన్న ఆశావాహులు పోటీచేయాలని ఆసక్తితో తమ అభిమానుల్ని, ఎన్నికల్లో ఖర్చు కోసం నగదును సిద్ధం చేసుకుని, నామినేషన్లు వేయటానికి తయారయ్యారు. గురువారం నోటిఫికేషన్ రావడంతో వెనువెంటనే నామినేషన్ ప్రక్రియ కూడా మొదలు కావడంతో బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన ఆయా పార్టీల ఆశవాహులు ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ అధినాయకత్వాలనుంచి అనుమతి కోసం, అలాగే ఎన్నికల కాదు ప్రక్రియలో భాగంగా పలు అంశాలకు సంబంధించి , గ్రామపంచాయతీ నుంచి నో డ్యూ సర్టిఫికెట్, తహసిల్దార్ ఆఫీస్ నుంచి కుల ధృవీకరణ పత్రాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అధికార పార్టీ కాంగ్రెస్ అలాగే ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఎం పార్టీ ల నుండి కూడా ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో మండల నాయకత్వాలు సమీక్షలు సమావేశాలు ఏర్పాటు చేసి అభ్యర్థుల ఎంపిక కోసం కమిటీలు కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది, జిల్లాస్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు ఏది ఏమైనా రాబోయే ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ఎంపీపీ జడ్పిటిసి పదవులు కైవసం చేసుకోవాలని బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకత్వాన్ని సమాయత్తం చేశారు. పోటీ చేసే ఆశావాహుల పేరు నమోదు చేసుకొని వారి సామాజిక వర్గాల సమీకరణ నేపథ్యంలో ఎంపిక కూడా చేపట్టనున్న సందర్భం ఏర్పడింది. అదే క్రమంలో పలు పార్టీల మధ్య పొత్తులు కూడా అవగాహన ఏర్పాటు చేసుకోవడానికి సమావేశాలు ఏర్పాటు చేశారు. గురువారం నుంచి నామినేషన్ ప్రక్రియ మొదలుకావడంతో కొంతమంది పలు పార్టీలను ఆశావాహులు ఇటు పార్టీ నాయకత్వాలతోటి సంప్రదింపులు జరుపుతూనే అదే క్రమంలో మండల ప్రాదేశిక నియోజక వర్గాలకు నామినేషన్లు కూడా దాఖలు చేశారు. గురువారం హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి, బీసీ రిజర్వేషన్ రద్దు కొరకు ఎన్నికల నోటిఫికేషన్ రద్దు కొరకు వేసినటువంటి పిటిషన్ దారులకు మధ్య జరుగుతున్న వాదనల సందర్భంగా గురువారం స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ పై హైకోర్టు స్టే విధించింది. ఎన్నో ఆశలతో స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ స్థానాలకు పోటీచేసి అభ్యర్థులుగా గెలుపొంది ప్రజాసేవ లో తరించుదామనుకున్న ఆశావాహుల ఆశలు ఆవిరైపోయినాయి. ఇదే క్రమంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకుండా గ్రామాల్లో పరిపాలన కుంటుపడిపోవడంతో, పంచాయతీలకు నిధులు లేకపోవడంతో మళ్లీ పాత కథే మొదలు అయిందని ఈ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో. మా గ్రామాలు ఎప్పుడు బాగుపడతాయో అని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.





# రోడ్డెక్కిన పువ్వుగుర్తు పార్టీ...

- బైరెడ్డి వర్సెస్ సీతారాం నాయక్ వర్గీయుల కొట్లాట...
- బీజేపీలో బట్టయాలైన కుమ్ములాట
- జిల్లా అధ్యక్షుడి ఒంటెద్దు పోకడ
- ఆగ్రహించిన బీజేపీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు
- బీజేపీ జిల్లా మీటింగ్‌లో రసాభాస

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**

ఏది జరిగినా మేమంతా కలిసి ఉంటాం.. అధినాయకత్వం ఆదేశాలను పాటిస్తూ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తామని... ప్రతిన భూనిన పువ్వు గుర్తు పార్టీ సోదరులు రోడ్డెక్కి కొట్టుకునే స్థాయికి చేరారు... ఇన్ని రోజులు అంతర్గతంగా ఉన్న విభేదాలన్నీ గురువారం ఒక్కసారిగా బహిర్గతం అయ్యాయి బయటపడని వర్గ పోరు బహిర్గతం కావడంతో బిజెపి జిల్లా స్థాయి సమావేశం రసాభాస గానే ముగిసింది. కమలం పార్టీలో అంతర్గత, ఆధిపత్య పోరు గురువారం బట్టబయలైంది. గత కొంతకాలంగా బిజెపిలో ఉన్న అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. గతంలో బిజెపిలో పనిచేసిన నాయకత్వానికి విస్మరించి కొత్త నాయకత్వానికి ఆజ్ఞ పోయడంతో వర్గ విభేదాలు బగుమన్నాయి. బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్వంచలోని రాతి చెరువు వద్ద గల ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి స్థానిక సంస్థల సమావేశం రసాభాసగా ముగిసింది. ఈ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన వర్గానికి మాత్రమే సమాచారం ఇచ్చి, ముఖ్య నాయకులను విస్మరించి ఏకపక్షంగా సమావేశం నిర్వహిస్తున్నారు. త్వరలో జరిగే జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల ఎన్నికల్లో పోటీ చేద్దాం అనుకున్న వారికి సమాచారం లేకపోవడంతో సీనియర్ నాయకులంతా ఒకటయ్యారు. బీజేపీ సీనియర్ నాయకుడు సీతారాం నాయక్ వర్గంతో పాటు పోనిశెట్టి వెంకటేశ్వర్లు, ఇతర జిల్లా స్థాయి నాయకులకు ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారనే సమాచారం తెలుసుకొని సీతారాం నాయక్ వర్గీయులు ఇతరులు అంతా కలిసి సమావేశం వద్దకు వెళ్లారు. సమావేశాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్రమైన వాగ్వాదం, తోపులాటలు చోటు చేసుకుని కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి మాజీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, గందరగోళం తగ్గలేదు. దీంతో తీవ్ర ఉద్రిక్తత మధ్య జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెళ్లిపోయిన తర్వాత, సీతారాం నాయక్ తనవర్గీయులు అతని తీరును పూర్తిగా తప్పుపట్టారు. ముఖ్యంగా త్వరలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఏకపక్షంగా తన అనుకూల వర్గానికే సీట్లు కేటాయించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు.



# నేడు డిప్యూటీ సీఎం పర్యటన


**మధిర అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉ .11 గం.లకు హైదరాబాద్ నుండి ఖమ్మం కు చేరుకోనున్న ఆయన అక్కడినుండి వైరాలో ఆ తర్వాత చింతకాని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రి చింతకాని నుండి క్యాంపు కార్యాలయానికి చేరుకుని బస చేస్తారు.

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 09:**



మండల పరిధిలోని ఎల్చి రెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలను భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాల సిబ్బందితో ఆయన మాట్లాడుతూ వాతావరణంలో జరుగుతున్న మార్పుల వల్ల కురుస్తున్న వర్షాలకు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలకు ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం భోజనం సకాలంలో అందించాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత హెచ్‌ఎం వార్డెన్ బాధ్యత వహించాలని సూచించారు. పాఠశాల పరిసరాలతోపాటు వంటగది సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్ అయన పరిశీలించి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది విద్యార్థినీలను స్వయంగా అడిగి తెలుసుకున్నరు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు క్రమశిక్షణ కలిగిన చదువుతోపాటు మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని, వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని రాత్రిపూట విద్యార్థినిలు ఎవరు బయటకు రాకూడదని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని అందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్‌ఎం ను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ప్రత్యేక వైద్య పరీక్షలు చేయడానికి ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఏఎన్‌ఎం లకు సరఫరా చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి విద్యార్థినిలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని, ప్రతిరోజు విద్యార్థినిల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఏఎన్‌ఎం కి సూచించారు. డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో పాల్గొంటున్నందున పాఠశాల పరిసరాలు, తరగతి గదులలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో సంబంధిత హెచ్‌ఎం వార్డెన్లకు మందలించి వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేసి పూర్తిస్థాయిలో శుభ్రం చేయించాలని తాసిల్దార్ కు ఆదేశించారు. విద్యార్థినిలకు సమయానుకూలంగా వంట చేసి పెట్టడానికి కొత్తవారిని తాత్కాలికంగా నియమించుకోవాలన్నారు. కంప్యూటర్ క్లాసులను పరిశీలించారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని వారి చదువుకు భంగం కలగకుండా చూడాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థినిలకు సరఫరా చేసేముందు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం వీరా కుమారి, వార్డెన్ విజయ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రభుత్వ వైద్యశాలతో ప్రపంచ మానసిక దివ్యాంగుల దినోత్సవం

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 9(ప్రభాతవార్త):** జిల్లా ప్రభుత్వ వైద్యశాలతో ప్రపంచ మానసికవికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యుసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా, కార్యదర్శిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి కె.వి చంద్రశేఖర రావు పాల్గొని మాట్లాడుతూ..ఎవరైన మానసిక వికలాంగులు బహిరంగ ప్రదేశాలలో,కనిపించిన యెడల వారిని గుర్తించిమెజిస్ట్రేట్ ముందు హాజరుపరచి, వారికి తగిన చికిత్సే సం ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్యశాలలోచేర్పించి మెరుగైన వైద్యం అందిస్తారు. ఒత్తిడి,ఆందోళన, మాదక ద్రవ్యాల వాడకం వలన కొంతమందమతిస్థిమితం కోల్పోయి అఘాయిత్యాలకు పాల్పడుతుఉంటారు. అలాగే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం కచితంగా నిర్వయవాదినిఅందిస్తామని అన్నారు. న్యాయ వ్యవస్థలో భాగంగాన్యాయ విజ్ఞాన సదస్సులు మరియు వ్యయం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, రాష్ట్ర న్యాసేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకువివిధ అలు ఖీప్రజలకు అందుబాటులో ఉండేవిధంగానసమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాగ్రేన్.ముఖ్య పర్యవేక్షణాధికారి నరేందర్, డాక్టర్ సామ్యరియు పారా లీగల్ వల్ల సెక్షన్ టోల్ ఫ్రీమరియు వైద్యులు, నరులు, సిబ్బంది పాల్గొన్నారు.







# సర్వీస్ నౌ సర్టిఫికేషన్స్ సాధించిన ఎస్‌బిఐటి విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ప్రముఖ బహుళజాతి సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ నిర్వహించే సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ (సి.యస్.ఎ) పరీక్షల్లో తమ కళాశాలకు చెందిన 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అమెరికా కేంద్రంగా ఆటోమేటెడ్ బిజినెస్ వర్క్ ఫ్లో, ఐ.టి. సంబంధిత సేవలు అందిస్తున్న సర్వీస్ నౌ లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరచడం ద్వారా ప్రపంచ స్థాయి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందించి అభినందించారు.సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ ఉద్యోగాలకు ప్రముఖంగా సర్వీస్ నౌ వారి సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ నే అన్ని కంపెనీలు ప్రామాణికంగా పరిగణిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. సాఫ్ట్ వేర్ రంగంలో గత 5 సంవత్సరాలుగా ఈ సర్టిఫికేషన్ పొందిన వారి కొరత ఉందని, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ విషయాన్ని గ్రహించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.వాల్మార్ట్, అమెజాన్ తో పాటు వివిధ ఫార్చ్యూన్ 500 కంపెనీలు క్లయింట్ గా కలిగిన సర్వీస్ నౌ తమ కళాశాలను గుర్తించి, తమ



విద్యార్థులకు సర్టిఫికేషన్ కు అవకాశం కల్పించిందని కళాశాల ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ సాధించటంలో తోడ్పాటును అందించిన లాజిక్ వైల్ ట్రైనింగ్ సంస్థకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పూలు అమ్మకం దారులకు ఫోటో గుర్తింపు కార్డులు పంపిణీ

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**



నగరంలో వివిధ ప్రాంతాల్లో పూలు అమ్ముకొనే వారికి ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ తో ఫోటో గుర్తింపు కార్డులు ఈరోజు గురువారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం ఏరియాలో ఖమ్మం లేబర్ అసిస్టెంట్ ఆఫీసర్ ఒనపాకల రమేష్ చేతులు మీదుగా ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్. మోయిన్, షేక్.ఖాజా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం లేబర్ అసిస్టెంట్ ఆఫీసర్ ఒనపాకల రమేష్ మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో పూల వ్యాపారులకు లేబర్ ఆఫీస్ నుండి ఇన్సూరెన్స్ చేపిస్తామని అవకాశం ఉన్న మేరకు లేబర్ ఆఫీస్ నుండి సహకారం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత అనేక సంవత్సరాల నుండి వివిధ ప్రాంతాల్లో సుమారు మూడు వందల మంది రకరకాల పూలు, పూల దండలు, పూల బోకేలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న పేద మధ్యతరగతి పూల అమ్ముకునే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ పూల వ్యాపారులకు అండదండగా ఉంటూ అన్ని విధాలా ఆదుకుంటుందని ప్రభుత్వం కూడా పూల వ్యాపారులకు ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని ఆంక్షలు లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ గౌరవ సలహాదారులు షేక్. మసూద్, కార్యదర్శి ఆర్.పీటర్, కోశాధికారి శాబాస్ అహ్మద్, కన్వీనర్ షేక్. ముజాయిద్దీన్, కార్యవర్గ సభ్యులు షేక్. నాగుల్ మీరా, వై. వినోద్, డి. శేఖర్, షేక్. ఈసూబ్, కృష్ణ వేణి, లాల్ బీ, జానిబీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం అక్టోబర్ 09, ప్రభాతవార్త:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ అభివృద్ధి పనులపై మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేస్తున్న పనులను ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యత ను పర్యవేక్షి ంచాలని, పనులలో లోపం కనిపిస్తే ఉపేక్షి ంచబోమని తెలిపారు. ప్రకాశ్ నగర్, గాంధీనగర్, ద్వారకనగర్, చర్చి కాంపౌండ్ రోడ్, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో పూర్తికాగా,



ఎన్ఎస్పీ క్యాంపు, కొత్త బస్టాండ్, తెలంగాణ తల్లికూడలి ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల ఫోటోలను కలెక్టర్ పరిశీలించారు.ఖమ్మం నగరం అందంగా ఉంటేనే జిల్లా అభివృద్ధి కనబడుతుందని అన్నారు. సెంటర్ డివైడర్లు, సర్కిల్ లకు రంగులు వేయాలని, ప్రమాదాల సూచికలు పెట్టాలని అన్నారు. నూతన టెక్నాలజీ తో నగరంలో గుంతలు పూడివేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో

# వైజాగ్ జిల్లా వాసికి ఖమ్మంలో అంత్యక్రియలు

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 9(ప్రభాతవార్త):** వైజాగ్ జిల్లా వాసికి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.విశాఖపట్నం జిల్లా సింహాచలం గ్రామానికి చెందిన వీరవెల్లి కుమార్ విశాఖపట్నం నుండి హైదరాబాదు రైల్లో ప్రయాణం చేస్తూ ఖమ్మం సమీపాన అనారోగ్యానికి గురికాగా ఖమ్మంలో రైలు దిగి అస్వస్థకు గురికాగా ఖమ్మం రైల్వే పోలీస్ వారు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పగా చికిత్స పొందుతూ మృతి చెందగా మృతదేహాన్ని వైద్యశాల సిబ్బంది మార్చరీలో భద్రపరిచారు. మృతుడి కుటుంబ



సభ్యులకు సమాచారం ఇవ్వగా మృతుడి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చరీకి చేరుకొని మృతదేహాన్ని చూసి గుర్తుపట్టి మృతి పట్ల ఎలాంటి అనుమానాలు లేవు అని పోలీసువారికి లిఖితపూర్వకంగా రాసిచ్చి మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకెళ్లడానికి పేదవారై ఆర్థిక పరిస్థితి బాగోలేక మృతదేహాన్ని అంత్యక్రియలు చేయమని అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో




# మహా అన్నదానం

**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** కల్లూరు లోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి మహేందర్ రెడ్డి రాణి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆధ్యాత్మికంగా ప్రతి ఒక్కరూ దేవుని

## అశ్వాపురంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- ఎన్నికల కోడ్ అమలుపై పర్యవేక్షణ**

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 9:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐఏఎస్ గురువారం అశ్వాపురం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులు, హాజరు పుస్తకాలు, ప్రజా సేవల అమలు విధానాలు, సిబ్బంది హాజరు వంటి అంశాలను సమీక్షించారు. పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలందించాలంటూ అధికారులకు సూచనలు చేశారు.తరువాత ఆయన అశ్వాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల 2025 నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లో ఉంది.



ఎంతటి వారైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎ మణిధర్ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వృత్తివిద్యా శిక్షణ ఫ్యాకల్టీ భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 09 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వృత్తి విద్య శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన శిక్షకుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో టైలరింగ్, కంప్యూటర్



డీటీపీ, స్పోకెన్ ఇంగ్లీష్, క్లాత్, జ్యూట్, బంజారా బ్యాగ్స్, ఫోటోషాప్ మల్టీమీడియా కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన శిక్షకుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్సుల్లో సింగరేణి కుటుంబాల, స్థానిక మహిళలు, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనుభవం, ఆసక్తిగల వారు ఈ నెల 15లోపు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు ధరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు.

## సింగరేణి హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 09 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, వైద్యఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తిర్లాపురం గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో 134మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, వైద్యసిబ్బంది అనంతలక్ష్మి,



కోఆర్డినేటర్ మారేశ్వరరావు, రాము, బాలు తదితరులు పాల్గొన్నారు.

## వంటల్లో నూనె తక్కువ ఉండేలా చూసుకోవాలి

**- మణుగూరు సీడీపీవో జయలక్ష్మి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 09 :

వంటల్లో నూనె తక్కువగా ఉండేలా చూసుకోవాలని మణుగూరు సీడీపీవో జయలక్ష్మి అన్నారు. ఆమె గురువారం మణుగూరులో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొని తల్లులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రతిఒక్కరు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తొలుత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో సూపర్వైజర్లు సుశీల, హిమబిందు, అరుణ, శ్యామల, లక్ష్మీకుమారి, స్వరూపారాణి, సుజాత, లక్ష్మి, స్వాతి పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 09 :

లయన్స్‌క్లబ్ఆఫ్‌మణుగూరు వారి ఆధ్వర్యంలో గురువారం రామానుజవరం గ్రామంలో సీనియర్ సిటీజెన్స్‌కు హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మీరాహుస్సేన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, సురేష్, కృష్ణ, కిషోర్, దాసు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటీజెన్స్‌కు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్09 :

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సీనియర్ సీటీజెన్స్‌ను ఘనంగా సన్మానించారు. తొలుత వృద్ధాప్యంలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ గాజుల రమేష్‌కుమార్, కముజు చంద్రమోహన్, గాజుల పూర్ణచందర్‌రావు, చింతపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## చెరుపల్లి గౌడ గ్రామ కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొంబోతుల సత్యం, గంట చిట్టిబాబులు ఎన్నిక**

మంగపేట అక్టోబర్ 09 ప్రభాతవార్త:

మంగపేట మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం శ్రీ కోదండ రామాలయం ఆవరణంలో గౌడకులస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బొంబోతుల సత్యంగౌడ్ ఉపాధ్యక్షుడిగా గాజుల పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గంట చిట్టిబాబు గౌడ్, కార్యదర్శిగా బత్తిని నాగేష్ గౌడ్, కోశాధికారులుగా రామగాని నరేందర్ గౌడ్, లగ్గ త్రివిక్రమ్ గౌడ్ , గౌరవ సలహా దారులుగా గాజుల లక్ష్మయ్య గౌడ్, ముక్కెర నర్సయ్య, బూర శ్రీనివాస్, గంధం వెంకటేశ్వర్లు, ఒరగంటి నాగేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## తొలిరోజు రెండు నామినేషన్లు

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ల సందర్భంగా అశ్వాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జడ్పీటీసీ , ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో మండలంలోని మొండికుంట మండల ప్రాదేశిక నియోజక వర్గం నుండి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తూ మండలంలోని తొలి నామినేషన్ ను జిల్లేపల్లి నాగలక్ష్మి ,రెండవ నామినేషన్ ను అదే స్థానానికి సిపిఎం పార్టీ అభ్యర్థిగా మంగి విజయ లు దాఖలు చేశారు.మొండికుంట ఎంపీటీసీ స్థానం బీసీ మహిళ కు రిజర్వ్ కావటం,గురువారం మండలంలో ఉన్న 12 ఎంపీటీసీ స్థానాలకు గాను ఈ రెండు నామినేషన్ లు మాత్రమే దాఖలు కావటం విశేషం.

## బీసీలను మోసగించిన ప్రభుత్వం

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్**



అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 9:

అమలు చేయలేని హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఈ రోజు సరికొత్తగా బీసీ లను మోసగించిందని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ అన్నారు.మండల పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ లపై చిత్తశుద్ధి ఉన్నట్లు,బీసీ లను నమ్మబలికి ఓట్లేపించుకోనటానికి ప్రవేశ పెట్టిన కామారెడ్డి డిక్లరేషన్ ను అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా అమలు చేయలేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీ ల నుండి ఎక్కడ వ్యతిరేకత వస్తుందేమో అని హడావుడిగా చట్ట బద్ధత లేని జీఓ నెంబర్ 9 తెచ్చారని,ఈ జీఓ పై కొందరు కోర్టులో కేసు వేసిన సందర్భంలో 8 తారీఖు విచారణ ఉందని తెలిసి,ఈ జీఓ చట్టబద్ధమైనది కాదు కోర్టులో వీగిపోతుందని తెలిసి కూడా ఏదో బీసీ లకు మేలుచేస్తున్నట్లు తొమ్మిదో తారీఖు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి హడావుడి చేసిందన్నారు.మీరు చేస్తున్న ప్రయత్నాలు,రాజ్యాంగం పట్ల,చట్టం పట్ల కనీస అవగాహన లేని ప్రభుత్వ పనితీరు ఈ రోజు స్పష్టంగా ప్రజలకు అర్థమయ్యిందన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధత గల బీసీ రిజర్వేషన్ ను ప్రకటించాలని, లేకపోతే జరగబోయే స్థానిక ఎన్నికల్లో మీకు బీసీ బిడ్డలే సరైన విధంగా బుద్ది చెపుతారని హెచ్చరించారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో, డీఎస్పీ

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 09:



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల 2025 నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జడ్పీ సీఈవో చంద్రశేఖర్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి గురువారం సందర్శించారు. నామినేషన్ ప్రక్రియను ఎంపీడీవో సునీల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవ్వరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నిక నోటిఫికేషన్ పై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడం గమనర్హం.

## సులానగర్ గ్రామపంచాయతీలో పోషణా పక్షం నిర్వహణ

**టేకులపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం సులా నగర్ గ్రామపంచాయతీ అంగన్వాడి సెక్టార్లో పోషణా పక్షంలో భాగంగా తక్కువ నూనె,చక్కెర తో వంటకాలు ఎలా తయారు చేసుకోవాలో వండి చూపించి వంటలను ప్రదర్శించారు.6 నుంచి 9 నెలల వయసు పిల్లల గృహాలను సందర్శించి తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకొని పలు జాగ్రత్తలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు,తల్లుల కు పలు ఆరోగ్య సూచనలు చేశారు.ఈ కార్యక్రమానికి సెక్టర్ సూపర్వైజర్ బి.నిర్మల, పంచాయతీ కార్యదర్శి పవిత్ర, అంగన్వాడీ టీచర్స్ బి.రాజేశ్వరి, బి.పద్మ, వై.పద్మావతి, జి.మంగతాయారు, ఆయా బి.రమా, ఆశ కార్యకర్తలు కే. చంద్రకళ, చైతన్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు వినాయక్ ఎంపిక

**ఇల్లందు టౌన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



మండలంలోని చల్ల సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బంజారా బిడ్డ కున్సోత్ వినాయక్ అండర్19 సీనియర్ కబడ్డీ రాష్ట్రస్థాయి జట్టులో ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ ఘనవిజయంతో పాఠశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేరింది. పాఠశాల శారీరక శిక్షణ ఉపాధ్యాయుడు కె. రాంబాబు ఆధ్వర్యంలో నిరంతర శిక్షణ పొందిన వినాయక్ తన అసాధారణ ప్రతిభతో రాష్ట్రస్థాయి ఎంపికలో స్థానం సంపాదించాడు. ఈ సాఫల్యంపై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ వినాయక్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. వినాయక్ సాధించిన ఈ విజయం మా పాఠశాల విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకం. అతని కృషి, అంకితభావం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని శారీరక శిక్షణ ఉపాధ్యాయుడు కె. రాంబాబు తెలిపారు. ఈ విజయంతో వినాయక్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఇల్లందు మండలానికి, చల్ల సముద్రం జిల్లా పరిషత్ పాఠశాలకు కీర్తి తెచ్చే దిశగా అడుగులు వేస్తున్నాడనేది వాస్తవం.

## తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలవ సుజాతనీ కలిసిన ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ ఇంచార్జ్...

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**





తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఓకే అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జిగా కొత్తగా ఎంపికైన పొద్దుటూరు నాగేశ్వరరావు బుధవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఆర్యవైశ్యుల ను రాజకీయంగా ఎదిగే విధంగా అందరూ కృషి చేయాలని చైర్మన్ సుజాత ఎమ్మెల్యే కు తెలిపారు.. కొత్తగా ఇన్చార్జిగా ఎంపికైన నాగేశ్వరరావు కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను పూల్ బొకేతో సత్కరించారు.. వారితోపాటు మై లవరపూ బసవయ్య, గుండా సోమేశ్ గుప్తా, గ్రంధి ప్రవీణ్, జి వి వి రవి ఉన్నారు..

## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**




పెంచిన ఆర్టీసీ బస్సుల చార్జీలను నిరసిస్తూ హైదరాబాద్ భవన్ ముట్టడికి వెళుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పండుగ సీజన్లో స్పెషల్ చార్జీలు ప్రజలపై రుద్దడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సి లి వేరుసత్యనారాయణ పరుచూరి వెంకటేశ్వర్లు ,జెకె శ్రీను, జబ్బర్, వాసు, రమేష్, శ్రీను సతీష్ కిషన్ పాసి ,రామ్లాల్ పాసి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలన నెల్లూరి..

**- రూ.25.41 కోట్లతో మోడల్ స్టేషన్‌గా రూపుదిద్దుకుంటున్న రైల్వే స్టేషన్..**

**- ప్రయాణికుల సౌకర్యాలే బీజేపీ ప్రభుత్వ ధ్యేయం...**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు..**

**ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**

ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గురువారం ఈ పనుల పురోగతిని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన రైల్వే అధికారులతో కలిసి సమీక్షి ంచి, అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నాం. ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.25.41 కోట్ల నిధులు కేటాయించబడి, పనులు దశలవారీగా వేగంగా సాగుతున్నాయి. ఈ స్టేషన్ ద్వారా రోజూ 83 రైళ్ల ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని తెలిపారు. అదనంగా ప్రయాణికుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ కంట్రోల్ రూమ్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ప్రయాణికుల రక్షణ కోసం సిఆర్పిఎఫ్ పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం కూడా కొనసాగుతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, పాలేరు నియోజకవర్గ మాజీ అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ తొండెపు సైదేశ్వరరావు, జిల్లా నాయకులు వేల్పుల సుధాకర్, మంద సరస్వతి, మార్తి ప్రసాద్, ఈదుల భద్రం, గడిల నరేష్, ఆర్.వి.ఎస్. యాదవ్, దుద్దుకూరి కార్తీక్, పసుమర్తి సతీష్, డి.కొండ శ్యామ్, శాసనాల సాయిరాం, మండల నాయకులు పాలెపు రాము, కడుదుల ప్రభాకర్, నాగవల్లి రామచంద్రం, గుత్తా వంశీ, భూక్య బాలాజీ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటుతాం

**ఇల్లందు అర్బన్ అక్టోబర్ 9, ప్రభాతవార్త :**




స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సారయ్య అన్నారు. గురువారం ఇల్లందు మండల సిపిఐ విస్తృతస్థాయి సమావేశం పట్టణంలోని విట్టల్ రావు భవన్ నందు జరిగింది. ఈ సందర్భంగా కే సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీ ఎన్నికల ఒడంబడిక ఆధారంగానే 16 ఎంపీటీసీ స్థానాలకు, ఒక జడ్పిటిసి స్థానానికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నామన్నారు . స్థానిక సమస్యలపై పోరాటం చేసి, ప్రజల్లో అభిమానం చూరగొన్న కార్యకర్తలకే పార్టీ బీఫామ్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క కార్యకర్త సిపిఐ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, సిపిఐ నాయకులు బసిపాక రవి,మోజెస్, గుగులోత్ కృష్ణ, ఉడుత ఐలయ్య, వడ్ల శీను, మంచాల వెంకటేశ్వర్లు, రాము, అలెం రాఘవేందర్రావు, తాండ్ర లక్ష్మీ ్మనారాయణ, బొల్లి కొమరయ్య, సదానందం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఏ రూపంలో అయినా ఆరోగ్యానికి హానికరం

**టేకులపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



అక్టోబర్ 9 టొబాకో ఫ్రీ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జయలక్ష్మి ్మ టేకులపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన టొబాకో ఫ్రీ మోటివేషన్ క్యాంపింగ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు తంబాకు,గుట్కా,పొగాకు, చుట్ట,బీడీ అలవాటు చేసుకోవద్దు పొగాకు తినడం, కాల్చడం వలన క్యాన్సర్ జబ్బులు వస్తాయని హెచ్చరించరు.బహిరంగ ప్రదేశాలలో పొగాకు తాగడం, తినడం చేయరాదు అలాగే పొగ తాగే వారి దగ్గర నిల్చున్న పక్క వారికి కూడా హాని జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లో ఎన్ సి డి పో డాక్టర్ మధు వరుణ్, డాక్టర్ దినేష్, సిహెచ్ఓ పార్వతి, పి హెచ్ ఎన్ చంద్రకళ, దేవా రాంప్రసాద్,వెంకటేశ్వర్లు, కౌసల్య,విజయ, ఏఎన్ఎం చంద్రకళ



# హత్య కేసును ఛేదించిన కామేపల్లి పోలీసులు

### నిందితులు అరెస్ట్: ఏసీపి తిరుపతిరెడ్డి

*కామేపల్లి,అక్టోబర్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదై న గట్ల వెంకటేశ్వర్లు మిస్సింగ్ కేసును చే ధించినట్లు ఖమ్మం ఏసీపీ తిరుపతిరెడ్డి, కారేపల్లి రూరల్ సీఐ బి.తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి.సాయి కుమార్ గురువా రం వెల్లడించారు.యూట్యూబ్లో సెర్చ్ చేసి.. ముక్కలుగా నరికి..దారుణం గా హత్య చే శారు.ఇటీవల జరిగిన అత్యంత కిరాతక హత్య కేసును పోలీసులు ఛేదించారు.ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు తో సహా ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో గత నెలలో జరిగిన హత్య కేసును పోలీసులు విజయవంతంగా చేధించారు .కేసు వివరా లను వారు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన పరిమి అశోక్ కొంత కాలంగా ఖమ్మం జిల్లాలో నివాసం ఉంటు న్నా డు. ఖ మ్మం అర్బన్ మండలం లో వంగతోట సాగు చేసేవాడు.సాగులో నష్టాలు రావడం, అ ప్పులపాలు కావడంతో ప్రత్యామ్నాయ వ్యాపారం చేసేందుకు ఖమ్మం వచ్చాడు. ఈ క్రమంలో ఖమ్మం నగర కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయాగా పనిచేసే నగ్మా తో అశోక్ కు



పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త శారీరక సంబంధానికి దారితీ సింది.ఈ క్రమంలోనే కెప్టెన్ బంజర గ్రామానికి చెం దిన గట్ల వెంకటేశ్వర్లు గ్రంథాలయం వద్ద అశోక్ కు పరిచయం అయ్యాడు.కాలక్ర మంలో వీరి పరి చయం స్వలింగ సంపర్కా నికి దారి తీసింది.అశోక్ రూమ్ కు వెంకటే శ్వర్లు తరచూ వచ్చిపో తుండేవాడు.ప్రతి సారి అశోక్ కు ఆర్థిక సహకారం చేసేవాడు.అయితే ఏక మొత్తంలో ఒకే సారి వెంకటేశ్వర్లును చంపి అతడి వద్ద ఉన్న బంగారం, ఇతర ఆస్తులను చేజిక్కిం చు కోవాలనే దురుద్దేశ్యంతో అశోక్ కుట్రకు తెరలేపాడు.ఈ క్రమంలో ఖమ్మం బాలపేటలో తాను వ్యవసా యం చేస్తున్న సమ యంలో పరిచయమైన కృష్ణయ్య సహకా రం తీసుకున్నాడు. వెంకటే శ్వర్లును ఎలా చంపాలి,చంపిన తర్వాత శరీర భాగాల ను గుర్తు తెలియని ప్రదేశాల్లో ఎలా వే యాలి అనే అంశాలను యూట్యూబ్లో సెర్చ్ చేశాడు.గత నెల 15వ,తేదీన వెంక టేశ్వర్లు యాథావిధిగా అశోక్ రూమ్ కు వచ్చి పడుకు న్నాడు.నిద్రలో ఉన్న వెంకటే శ్వర్లును తెల్లవారు జామున అతి కిరాతంగా అశోక్ నరికి చంపాడు.మెడపై పలు మార్లు నరికి తల, మొండెం వేరు చేశా డు.ఆ సమయంలో నగ్మా ను రూమ్ బయట కాపలాగా ఉంచాడు.శరీరాన్ని ముక్కలు గా నరికిన తర్వాత ఆ భాగాల ను ప్లాస్టిక్ కవర్లలో కట్టి కరుణగిరి ప్రాంతంలో పొదలు,చెత్తలో విసిరేశాడు.ఆ తర్వాత గదిలోని రక్తపు మరకలను శుభ్రపరిచినట్లు విచారణలో తేలిందని ఏసీపీ తెలిపారు.నిందితులు ఏ1 గా పరిమి అశోక్, ఏ2 కొమ్ము నగ్మా, ఏ3 పెంటి కృష్ణపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. వారి వద్ద నుండి రెండు తులాల గోల్డ్ చైన్, సెల్ ఫోన్లు,రెండు కత్తులు,దుస్తులను స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచి న సింగరేణి సీఐ బి.తిరుపతిరెడ్డి,కామే పల్లి ఎస్సై బి.సాయికుమార్,కారేపల్లి ఎస్ఐ గోపి, కానిస్టేబుల్ లు సంపత్, ఆనంద్,అంజి, రాజేశ్, ఉపేందర్, సైదాను ఏసీపీ అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

*హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 09,ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ మండల స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డు బ్రోచర్ ఆవిష్కరించి, ఇంటింటికి తిరిగి పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటెద్దు నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్



ప్రభుత్వం అమలు కాని ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కి రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు.స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ,ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ కెఎల్ఎం రెడ్డి , షేక్ అలీ , పత్తిపాటి రమ్య నాగరాజు , గువ్వల వీరన్న, చీకూరి రాజారావు ,పల్లె నాగిరెడ్డి , మల్లెపల్లి వీరబాబు, కామిశెట్టి వెంకటేశ్వర్లు , కట్ట సతీష్, మాడుగుల పరశురాం , సాముల మట్టారెడ్డి ,ఉస్తేల లింగారెడ్డి, వీరమల్ల సుందరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిరక్ష్యం వహించొద్దు..ఆర్డీవో

*హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 09,ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో నిరక్ష ్యంగా వ్యవహరించొద్దని, అధికారులు పక్షపాతం లేకుండా బాధ్యతగా పనిచేయాలని ,ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం హుజూర్ నగర్ ఎంపీడీవో కార్యాలయములో జెడ్పిటిసి ,ఎంపిటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల విధులు నిర్వర్తించే సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎవరికి నిర్దేశించిన విధులను వారు సమయా నుసారం హాజరై బాధ్యతగా నిర్వర్తించాలని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్లు అధికారులు బాధ్యతలు నిర్వర్తించా లని



సూచించారు . విధుల్లో అలసత్వం, పనిలో నిరక్ష ్యం వహిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. సిబ్బందికి ఎలాంటి సెలవుల మినహాయింపులు ఉండవని, తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. ఈ నెల 13 నుంచి దాఖలు చేయనున్న నామినేషన్ల ప్రక్రియకు అన్నీ ఏర్పాట్లు చేయాలని ఇంచార్జ్ ఎంపీడీవో ని ఆర్డీవో ఆదేశించారు . నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎవరు ఉండ కుండా చూడాలని ఎస్ ఐ బి మోహన్ బాబు కు సూచించారు .నామినేషన్ లు స్వీకరించేటప్పుడు పార్టీ అభ్య ర్థుల తో ఎన్నికల నియమావళి, అనుసరించాల్సి న పద్ధతులపై అవగాహన కల్పించారు. జెడ్పిటిసి నామినేషనల దరఖాస్తు లను స్వీకరణ కొరకు ఒక ఆర్వో , ఎంపీటీసీ స్థానాల నామినేషనల అభ్యర్థుల స్వీకరన కొరకు ఇద్దరు ఆర్వో లను ,ఇద్దరు ఏ అర్వో లను , రిజర్వు లో ఒక ఆర్వో,ఒక ఏఆర్వో లను నియమించినట్లు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ నాగార్జున రెడ్డి , ఎంపీడీవో లావణ్య ,డీటీ నాగేందర్, అగ్రికల్చర్ ఏడీఏ బి రవి , పి శ్రీనివాస్ , ఎస్ఎం జహార్ ఆలం ,బి శ్రీనివాసరెడ్డి , సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి , పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు

### 22 మంది విద్యార్థులకు సోకిన కామెర్లు

*మేళ్లచెరువు,అక్టోబర్09,ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో జాండీస్(కామెర్ల వ్యాధి) కలకలం రేపింది.స్థానిక ఆరెంజ్(కృష్ణవేణి) పాఠశాలలో 22 మంది విద్యార్థులకుకామెర్ల వ్యాధి సోకినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.దీంతో హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు.ఈ మేరకు గురువారం డిఎంహెచ్ ఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని టీం ఆరెంజ్ స్కూలో తనిఖీలు చేపట్టారు.ఆహారపదార్దాల నాణ్యత,త్రాగు నీరు,శానిటేషన్ ను పరిశీలించారు.అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ,గత సెప్టెంబర్ నుండి 22 మంది స్టూడెంట్లు కామెర్ల వ్యాధిబారిన పడి ట్రీట్మెంట్ తీసుకున్నట్లు గుర్తించామని అన్నారు.పది చోట్ల డ్రింకింగ్ వాటర్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ లకు పంపనున్నామని అన్నారు.ఇది ఒకరి నుండి మరొకరి సోకే ప్రమాదం ఉండటంతో పేరెంట్స్ కి కూడా టెస్ట్ లు చేసి అబ్జర్వేషన్




### విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడిగా రావెల్లి

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 9 ప్రభాతవార్త :*

విశ్రాంత ఉద్యోగస్తుల అధ్యక్షుడిగా రావెల్లి అజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మల్కారం రోడ్ లోని విశ్రాంత ఉద్యోగస్తుల భవనంలో నిర్వహించిన సమావేశంలో విశ్రాంత ఉద్యోగస్తుల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఈ వెస్లీ,



కార్యదర్శి ఆర్. వెంకటేశ్వర్ల ఎన్నికల అధికారులుగా బాధ్యతలు నిర్వహించారు. అందరి ఆమోదంతో రావల్లి అజయ్ కుమార్ ను మరో మారు ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రావిల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ తనకు మరోసారి అవకాశం కల్పించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా అద్దంకి లక్షీ ్మనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. సూర్యనారాయణ, కోశాధికారిగా ఊకే. రామచంద్రరావు, అసోసియేట్ టి.సంధ్యారాణి, ఉపాధ్యక్షులుగా ఎస్. సాంబయ్య, కొండ పద్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్ ప్రసాదరావు, డి. లక్ష ్మయ్య, ప్రచార కార్యదర్శిగా వీరభద్రం, జిల్లా కోఆర్డినేటర్ గా కే మోషే ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు నారాయణరావు, మోహన్ రావు, తిరుపాల్, ఎస్.కె ఫకీర్, అశ్వరావుపేట అధ్యక్షులు రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బిసిలను అపహాస్యం చేసిన సర్కార్
### ...బిసి రిజర్వేషన్లపై స్టే, సర్కారు వైఫల్యం



### ...రాహుల్‌గాంధీ మెప్పుకోసమే రిజర్వేషన్ల డ్రామా....

*గట్టుప్పల్,9అక్టోబర్,ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రకటించి,చివరికి హైకోర్టు స్టే విధించే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చి బిసి వర్గాలను నవ్వులపాలు చేశారని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం ఆరోపించారు.గురువారం స్తానికంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జివో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించిందంటే ఆ ఉత్తర్వులు తప్పుల తడకగా ఉందని,ఇది సాక్ష్యమని పేర్కొన్నారు.కేవలం కాంగ్రెస్‌పార్టీ అధినాయకత్వం రాహుల్‌గాంధీ మెప్పుకోసం ప్రజామోసం చేసినట్లు వ్యాఖ్యానించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా నిజంగా42శాతం బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రందద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని,అప్పుడు మాత్రమే చట్టబద్ధత ఏర్పడుతుందని,లేకపోతే ఇది ప్రజల మోసమే అవుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్షంగా పార్లమెంటులో బిసి రిజర్వేషన్‌ల సాధనకు కృషి చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిలుకూరి అంజయ్య,పున్న కిషోర్,నారని జగన్,నెలంటి వెంకటేశం,చెరుపల్లి నగేష్,దోర్నాల బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి నూతన ఎస్సైగా పోలిశెట్టి శ్రీకాంత్

కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:




కామేపల్లి పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా పోలిశెట్టి శ్రీకాంత్ గురువారం బాధ్య తలను స్వీకరించారు.ఇక్కడి నుండి బదిలీ అయిన ఎస్ఐ బి.సాయికుమార్ చేతుల మీదుగా శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు.కాగా బదిలీ అయిన సంద ర్భంగా ఎస్సై బి.సాయికుమార్ ను పోలీ స్ సిబ్బంది ఘనంగా సత్కారం చేశారు. తమకు సహకరించిన మండల ప్రజలకు బదిలీ అయిన ఎస్ఐ సాయికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాగా నూతన ఎస్సై శ్రీకాంత్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ శ్రీకాంత్ మా ట్లాడుతూ బాధ్యతాయుతంగా సమర్థవం తంగా విధులు నిర్వహించడం జరుగు తుందన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకు, కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయ డం జరుగుతుందని స్పష్టం చేశారు.

## అవధానిగా క్రమాంతం పట్టా సాధించిన బుత్విక్



వైరా అక్టోబర్ 9 (ప్రభాత వార్త)

వైరా లోని శ్రీ సత్యసాయి వేద పాఠశాల వేద పండితులైన దుర్భాకుల కుమార్ శర్మ రాధిక కామేశ్వరి దంపతుల కుమారుడు బుత్విక్ శర్మ జాతీయ స్థాయిలో పలు వేద పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణుడయ్యాడు. క్రమాంతం పట్టా సర్టిఫికెట్ ను అవధానిగా ప్రథమంగా జాతీయ స్థాయిలో అందుకొని ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత పొందాడు. శర్మ మాట్లాడుతూ తన కుమారుడు తొమ్మిదో సంవత్సరం ఉపనయన అనంతరం పదో సంవత్సరంలో హైదరాబాదులోని శ్రీ వెంకటేశ్వర విద్యారణ్య చేర్యాల నందు వేద విద్యాభ్యాసం చేసి వేద విద్యలో మూలం క్రమం పూర్తి చేసుకుని. అవధానిగా పేరుగాంచాడని తెలిపారు. లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ చిన్న వయసులోనే వేద విద్య అభ్యసించటం మంచి వరం అని అన్నారు.వేద విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటూ వేద పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు,జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, కన్యదారి హనుమాయమ్మ, చింతోజు సీత బుత్విక్ శర్మను సన్మానించారు.

## పత్తి పంటను పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు

౹కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



హరిచంద్రపురం గ్రామంలో గుగులోత్ రాందాస్ పత్తి పంటను ఖమ్మం సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించా రు.రైతు గుగులోత్ రాందాస్ ఖమ్మం లో పురుగుమందుల దుకాణం లో స్వర్ణపాల్ లీడర్ గోల్డ్,ఇతర మందులను కొనుగోలు చేశారు.అనంతరం మందులు,పురుగు మందు, పోషకాలను కలిపి పత్తి పంటపై పిచికారీ చేశారు.చేసిన తర్వాత పంటలో అనేక రకాల సమస్యలు వస్తున్నాయని మండల వ్యవసాయ అధికారి బి.తాం దేవి కి తెలియజేయడంతో స్పందించి సమస్యను సహాయ సంచాలకులు దృష్టికి తీసుకు వెళ్లడంతో రాందాస్ పత్తి పంటను తారా దేవి, అర్బన్ మండల వ్యవసాయ శాఖ అధికారి బి. కిషోర్ బాబు,గుగులోత్ రాందాస్ 15 ఎకరాల పత్తి పంటను పరిశీలన చేసి రైతుకు తగు సలహాలు,సూచనలు చేశారు. రైతులు రకరకాల మందులు కలిపి పిచికారి చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని కోరారు.పంట తిరిగి కోలుకోవడానికి 19.19.19,ఇతర సూక్ష ్మ పోషకాల మందులను కలిపి పిచికారి చేశానని తెలిపారు.తదుపరి చర్యల నిమిత్తం శాస్త్రవేత్తలకు సూచిస్తామని తెలియజేశా రు. బి.కిషోర్ బాబు ప్లీడరు అను పురుగుమందును నాణ్యత ప్రమాణాల పరీక్ష కొరకు నమూనాలను సేకరించి నాణ్యత ప్రమాణాల పరీక్ష కొరకు లాబరేట రీకి పంపించారు.రైతులు పురుగు మం దులు పిచికారి చేసేటప్పుడు తగిన మోతాదు ప్రకారం మాత్రమే పిచికారి చేసుకోవాలని సూచించారు.తైవాన్ స్ప్రేయర్ ద్వారా పురుగు మందులు పిచికారి చేయునప్పుడు నాజిల్,స్ప్రేయర్ ను శుభ్రంగా కడిగిన తర్వాత మాత్రమే పిచికారి కొరకు ఉపయోగిం చాలని,పురుగు మందుల పిచికారి కొరకు నైపుణ్యం కలిగిన వారిచే స్ప్రేయింగ్ చేయించాలని సూచించారు.

## సీసీఐ కేంద్రాలలోనే రైతులు పత్తి విక్రయాలు జరుపుకోవాలి



కారేపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని రైతులు మండల కేంద్రంలోని సిసిఐ కేంద్రంలో పత్తి విక్రయాలు జరుపుకోవాలని, దళారుల మాటలు నమ్మి మోసపోకుండా నేరుగా సిసిఐ కేంద్రంలోనే విక్రయాలు చేసుకోవాలని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈ .నరేష్ కుమార్ కోరారు. గురువారం కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో పలువురు రైతులకు సంబంధించిన పత్తి చేనులు పరిశీలించి, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా క్వింటాకు 8110 రూపాయలు ధర ప్రకటించిందని, తేమ శాతం లేకుండా పత్తిని కేంద్రానికి తీసుకొచ్చి, వెచ్చించుకొని, నేరుగా నగదు చెల్లింపుల కోసం బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఆధార్ తో లింక్ అయ్యి ఉండాలని కోరారు. రైతులు తీసుకొచ్చే పత్తి తేమశాతం 12!! ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. శ్రీనివాసరావు, సిబ్బంది రంజిత్, మున్నేరు మధు, రవి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## కామేపల్లి కాంగ్రెస్ జడ్పిటిసి రేసులో ఏపూరి హేమమాలిని

కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



కామేపల్లి కాంగ్రెస్ జడ్పిటిసి రేసులో ఊట్కూరు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఏపూరి హేమమాలిని ఉన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల జడ్పిటిసి స్థానానికి హేమమాలిని పోటీ చేయనున్నారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్ సతీమణి హేమమాలిని.మహేం ద్ర కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులుగా,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా,జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా సుదీర్ఘకాలం పనిచే శారు.ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ నాయకులు గా కొనసాగు తున్నారు.అనేక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా మహేంద్ర కుమార్ పనిచేశారు.మండల జడ్పిటిసి స్థానం ఈ దఫా జన రల్ మహిళకు కేటాయించడంతో తన సతీమణిని ఎన్నికల బరిలో నిలుపుతు న్నారు.పార్టీ పెద్దలు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్,పార్టీ శ్రేణు లు హేమమాలినికి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ను అందజేసేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజలు, పార్టీ శ్రేణు లు జడ్పిటిసి బరిలో నిలుస్తున్న ఏపూరి హేమమాలిని ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## వరి విత్తనాలను నేరుగా వెదజల్లటం వల్లన అధిక లాభాలు



కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

పొలంలో వరి విత్తనాలను నేరుగా వెదజ ల్లటం వల్లన రైతులు అధిక లాభాలు పొందుతారని పెస్టిసైడ్స్ ఆఫ్ ఇండియా సంస్థ కోఆర్డినేటర్లు హర్షదిప్,ధరావత్ హుస్సే న్,మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి. తారా దేవి అన్నారు.కామేపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రై తులకు నేరుగా వరి వెదజల్లే విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరి విత్తనాలను నేరుగా వెదజల్లే పద్ధతి ద్వారా రైతులకు నాటు ఖర్చు ఉండదని అన్నారు.నీళ్లు ఆదా అవుతాయని,దిగుబడి తొందరగా వస్తుందని పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు.ఈ విధానం రైతులకు చాలా ఉపయోగకరం అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు,వ్యవ్యవసా య శాఖ సిబ్బంది,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## రేషన్ దుకాణాలపై సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక తనిఖీ

వైరా అక్టోబర్09 (ప్రభాత వార్త)



వైరా మున్సిపాలిటీ తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో రేషన్ షాప్ దుకాణాలను సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో నిల్వ ఉన్న రేషన్ బియ్యం స్టాకు ను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.పేదలకు ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణ డీలర్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా రేషన్ను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు ఆర్ ఐ కిరణ్ కుమార్ వెంకటేశ్వర్లు ఖమ్మం అర్బన్ డిటి విజయబాబు ఖమ్మం రూరల్ డిటి మంత్రి నరేష్ సత్తుపల్లి డిటి వీరయ్య మధిర డిటి ప్రసన్న సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి ఆకుకూరలే మేలు

కారేపల్లి: అక్టోబర్ 9 ప్రభాతవార్త



సంపూర్ణ ఆరోగ్యానికి ఆకుకూరలే మేలని గర్భిణీ స్త్రీలు ఆకు కూరలు తింటే రక్తహీనత ఉండదని సిడిపిఓ దయామణి అన్నారు. సింగరేణి మండలంలోని భాగ్యనగర్ సెక్టర్లో లావుడ్యా తండా అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం సందర్భంగా సెక్టార్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి ఆవరణలో కూరగాయలు ఆకుకూరలను పండించుకోవాలన్నారు.తక్కువ ఖర్చుతో దొరికే ఆహార పదార్థాల గురించి , పల్లీలు, బెల్లం, శనగలు, అటుకులు, మునగాకు, కరివేపాకు ,బచ్చలి కూర, యొక్క ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.గర్భిణీ స్త్రీలు ఇవి తినడం వలన రక్తహీనత ఉండదనీ, కడుపులో ఉన్న శిశువుకు మెదడు బాగా అభివృద్ధి చెందుతుందన్నారు.వంటలలోనూనె చాలా తక్కువగా వాడడం ఆరోగ్యానికి మంచిదని సూచించారు.పోషకార ప్రదర్శనలో పెట్టిన వంటలు ఆకుకూరచపాతి, ఆకు కూర దోశ, మునగాక పకోడీ ,మునగాకు కారం పొడి, మొలకలు, క్యారెట్, బీట్రూట్ హల్వా, ఆకుకూరలు మొదలగు వాటి గురించి ఒక్కొక్క దాని గురించి తల్లులకు వివరించారు. సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సూర్యం ,స్కూల్ హెచ్ఎం,సూపర్వైజర్ మాలతి కుమారి ,రాధ,పోషణ అభియాన్ బీసీ రమేష్,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు , తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం చేగువేరా

కారేపల్లి : అక్టోబర్ 9 ప్రభాతవార్త

యువకులకు నేడు ఆదర్శం చేగువేరా అని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్ అన్నారు. చేగువేరా 59వ వర్ధంతిని గురువారం కారేపల్లిలో నిర్వహించారు చేగువేరా చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ప్రపంచ యూత్ ఐకాన్ గా, ప్రజా సమస్యలపై పోరాడుతూ యువత ఎదుర్కొనే సమస్యలకు పోరాటమే మార్గమని అన్నారు జీవితాంతం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణం అర్పించిన విప్లవ వీరుడు, నిత్య స్ఫూర్తి ప్రదాత చేగువేరా కొనియాడారు. ప్రపంచ యూత్ ఐకాన్ యంగ్ డైనమిక్ లీడర్...ప్రవహించే ఉత్తేజం..భయపడటం ఎప్పుడైతే మానెస్తమో..అప్పుడే మన జీవితం మొదలైనటు...ఒకరి కాలికింద బానిసల బ్రతికే బదులు లేచి నిలబడి ప్రాణం వదిలేయడం మేలు... ప్రపంచంలో ఎప్పుడు, ఎవరికీ అన్యాయం జరిగిన స్పందించడానికి సిద్ధంగా ఉండు...అన్న చేగువేరా మాటలకు కట్టుబడి ఖీఖీచేగువేరాఖీఖీస్ఫూర్తితో ముందుకు నడవడమే...నేటి యువత సమాజంలో అన్యాయాలను, దోపిడీని ఎదిరించి, చేగువేరా స్ఫూర్తిని కొనసాగించడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం దిలీప్ కుమార్, ఎర్నాగి సంపత్ , ఎస్. కె సలీం, చిలుముల కమలాకర్, ఆదెర్ల వెంకటేష్, పాల్గొన్నారు.

# హైకోర్టు స్టేతో నిలిచిన ఎన్నికలు...

**- ఎన్నికల ఏర్పాట్లు సిద్ధం చేసుకున్న అధికారులు..**

సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో 9 విడుదల చేయటంతో హైకోర్టులో ఈ విషయమై దాఖలు చేసిన పిటిషన్ కు వాదోపవాద నలుఅనంతరం గురువారం హైకోర్టు ఎన్నికలపై తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ స్టే ఇచ్చింది. ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో ఎంపీటీసీ జడ్పిటిసి, ఎన్నికలు రెండు విడతల్లో, సర్పంచ్ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించాలని గురువారం ఉదయం షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. ఈ స్థానిక సంస్థల ఎన్నికల విషయమై మండల స్థాయిలో అధికారులంతా పోలింగ్ సిబ్బందిని నియమించి పోలింగ్ మెటీరియల్ పోలింగ్ బూతులు అన్ని సిద్ధం చేసుకొని యున్నారు. బీసీ రిజర్వేషన్ల 42 శాతం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టులో వేసిన పిటిషన్ పై వాదనలు అనంతరం హైకోర్టు సాయంత్రం ఎన్నికలు నిర్వహణపై స్టే ఇవ్వటం జరిగింది. ఒక జడ్పిటిసి,మండలంలో




21, గ్రామపంచాయతీలు, 13 ఎంపీటీసీలు, లకు రిజర్వేషన్లు కేటాయించి ఎన్నికల ఏర్పాట్లపై అధికారులు అప్రమత్త మై ఉన్నారు. హైకోర్టు ఎన్నికలో పై స్టేమధ్యంతర ఉత్తర్వులు ఇవ్వటంతో అధికారులు తాత్కాలికంగా ఎన్నికల గురించి ఆగిపోయారు. ఎన్నికల కమిషన్ ఉదయం షెడ్యూల్ విడుదల చేసిన తర్వాత సాయంత్రం ఎన్నికలు నిలుపుదల చేస్తున్నట్లు హైకోర్టు స్టే ఇవ్వటంతో ఆప్పటివరకు ఉద్యోగులు రాజకీయ పార్టీ నాయకులు సైతం ఉత్సాహంగా ఉన్న వారిలో నిరాశ నిస్పృహ లు నెలకొన్నాయి.




# సింగరేణి పిఓ జన్మదిన వేడుకలు...

సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుఅధికారి ఎన్ వి ఆర్ ప్రహ్లాద్ జన్మదిన వేడుకలు అధికారులు కార్మిక నాయకులు మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రాజెక్టు కార్యాలయంలో ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రాజెక్టు అధికారి ప్రహ్లాదుకు శుభాకాంక్షలు తెలిపి సింగరేణి ఉద్యోగులు, యూనియన్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే సింగరేణి మైనార్టీ ఉద్యోగులు ప్రాజెక్టు అధికారి ప్రహ్లాదుకు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ముస్లిం మైనార్టీ నాయకులు బాజీ పాషా, ఆజ్గర్ ఖాన్, రఫీ, యాకూబ్ షరీఫ్, అజ్గర్, ముజీర్ జానీ పలువురు నాయకులు ఉద్యోగులు హాజరయ్యారు.

# అక్రమలకు గురవుతున్న ప్రభుత్వ భూములు..

**- 794 సర్వే నెంబర్లో బడా బాబులు పాగా...**

సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త :

ప్రభుత్వ భూములను ఆక్రమించుకొనిపట్టా భూములుగా తయారుచేసుకొని దర్జాగా అనుభవిస్తున్న బడాబాబుల విషయం మండల పరిధిలోని రేజర్ల రెవిన్యూ పరిధిలో వెలుగు చూసింది. సర్వే నెంబరు 794లో దాదాపు 225 ఎకరాలు విస్తీర్ణం ఉండగా 88 సర్వే నెంబరు పేరుతో కొత్తూరు గ్రామంలోని 22 ఎకరాలు పైగా బడా బాబులు పాగా ఏసి దర్జాగా అనుభవిస్తున్నట్లు గ్రామస్తుల నుండి ఆరోపణలు వస్తున్నా యి. ప్రభుత్వ భూములు 88 సర్వే నంబరు గామార్చి 88 నెంబర్ పేరుతో పట్టా చేయించు కోవటంలో పెద్ద ఎత్తున చేతులు మారాయని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ప్రభుత్వ భూములైన సర్వే నెంబరు 794లో



ఉన్న భూములు కి 88 సర్వేనెంబర్ గా మార్చి దాదాపు 80 మంది రైతులకు పైగా పట్టాలు ఇచ్చి పెద్ద ఎత్తున నెంబర్లో మార్చి రెవిన్యూ అధికారులు సొమ్ము చేసుకున్నారని విమర్శలు వస్తున్నాయి. సర్వే నంబర్లు మార్చటంలో పెద్ద ఎత్తున చేతులు మారాయని ఈ విషయమై హైకోర్టు జస్టిస్, గవర్నర్, సీఎంతో సహా, సిబిఐ, సిఐడి విజిలెన్స్, తదితర ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు ద్వారా తెలిసింది. తాజాగా ఈఏరియాలో సింగరేణి వాళ్ళు రోడ్డు నిర్మాణం చేపడుతుండగా భూసేకరణ యాక్ట్ 2013 కి విరుద్ధంగా నోటీసులు జారీ చేసినట్లు రైతుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఇండ్లస్థలాలుగానమోదయున్న ఈ ప్రాంతాన్ని వ్యవసాయ భూమిగాభావించివ్యవసాయానికి ఇచ్చే పరిహారం మాత్రమే ఇస్తామని రైతులు పై ఒత్తిడి చేస్తున్నట్లు రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సత్తుపల్లి ప్రాంతంలో అసైన్డు, సీలింగు, ప్రభుత్వ భూములు, ఆక్రమణలకు గురవుతున్న సంబంధిత అధికారులు ఎవరో పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇట్టి భూములపై రిజిస్ట్రేషన్ కూడా జరగటం పలు అనుమానాలు కు దారితీస్తుంది. ఈ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ ఉన్నత స్థాయి విచారణ జరపాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

# కల్లూరు మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు గా సయ్యద్ రవూఫ్

కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త



కల్లూరు మండల ముస్లిం (సదర్ )అధ్యక్షుడిగా సయ్యద్ రవూఫ్ ఎన్నికైనారు. గురువారం జరిగిన మండల ముస్లిం త్రిసభ్య కమిటీ సమావేశంలో సభ్యులందరి ఆమోదంతో రవూఫ్ ను ఎంపిక చేశారు. పై విధంగా రవూఫ్ ఎంపికైనట్లు మండల ముస్లిం త్రీ సభ్య కమిటీ ఎన్నికల అధికారులు మునాఫ్, అమీరుద్దీన్, ఉస్మాన్ లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

# లంబాడీల ఎస్టీ హోదా తొలగిం పుకు దీర్ఘకాలిక పోరాటం,,!!

**- ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్**

**- సమ్మక్క సారలమ్మ సన్నిదిలో ఆదివాసిల సమావేశం**

మేడారం ప్రభాతవార్త :

లంబాడీలను ఎస్టీజాబితా నుంచి తొలగింపుకు పోరాడాలిఅందరు ఐక్యమై ఉద్యమానికితరలిరావాలన్నారు.సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండల కేంద్రంలోని మేడారం గ్రామంలో సమ్మక్క సారలమ్మ పోరాటాల పురిటి గడ్డపై ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగానికి విరుద్ధంగా షెడ్యూల్డ్ తెగల హోదా అనుభవిస్తున్న లంబాడి కులస్తులను తొలగించే వరకు దీర్యకాలిక ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా తొమ్మిది తెగలను షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించబడినాయి. 1976 సంవత్స రంలో రాజ్యాంగానికి విరుద్ధంగా గుర్తించబడిన లంబాడి తెగ విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ, రాజకీయ రంగాలలో అత్యధికంగా రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. దీనిని వల్ల ఆదిమ లక్షణాలున్న తొమ్మిది తెగలు నష్టపోతున్నారు. అందుకే తొమ్మిది తెగల సమన్వయంతో లంబాడీలను తొలగించే వరకు మా పోరాటం ఆపకూడదని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి ముసుగులో ఆదివాసి తెగ సంస్కృతి సాంప్రదాయాలకు విఘాతం కలిగించే విధంగా ప్రయత్నం చేస్తున్నది. దీనిని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ జాతరను ఆర్థికపరమైనటువంటి వనరుగా ఉపయోగించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తూ, వనదేవతుల చరిత్రను వక్రీకరించే విధానాన్ని అమలు చేస్తుందని దుయ్యబట్టారు. ఆదిమా తెగల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదని తెలిపారు. ఈ జాతరకు విశేషమైన భక్తజనాలు భక్తిశ్రద్ధలతో కొలుచుకునే జాతర కాబట్టి జాతర యొక్క విలువలు అలాగే ఉంచాలని కోరారు. శ్రీ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ లోగో లో లంబాడీల భాషా పదాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఆదివాసి సమూహాల భాషా పదాలను ఉపయోగించాలని కమిటీ తీర్మానం చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ రాజ్ స్థానిక సంస్థ ఎలక్షన్లలో కామన్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రక్రియను అమలు చేయకుండా చూడాలని కోరారు. భారత రాజ్యాంగ ఐదవ షెడ్యూల్డ్ భూ భాగంలో స్థానిక సంస్థల ఎలక్షన్లలో వంద శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజన ప్రజాప్రతినిధులనే ఎన్నిక చెయ్యాలని ఉన్నప్పటికీ దీనిని అమల్లోకి తీసుకు రావడం లేదు. కనుక దీనిని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. లంబాడీల తొలగింపు అంశం, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సాంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కొరకు, ఐదవ షెడ్యూల్ భూ భాగంలోని స్థానిక గిరిజనులకు 100శాతం రిజర్వేషన్ల అమలుకై దశల వారి ఉద్యమాలు కొనసాగిస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ నెల 19వ తారీకు రోజున అదిలాబాద్ జిల్లాలోని కొమురం భీమ్ పోరాట గడ్డ జోడేఘాట్ కేంద్రంగా అన్ని ఆదివాసి ప్రజా సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించి సమ్మక్క, సారలమ్మ మరియు కొమురం భీం పోరాట పటిమతో లంబాడీల షెడ్యూల్డ్ హోదా తొలగింపు కొరకు గ్రామ గ్రామాన గ్రామ కమిటీలు నిర్మాణం, మండల, జిల్లా కమిటీల నిర్మాణం కొరకు ప్రణాళిక రూపొందించి, ప్రతి మండల తాసిల్దార్ కార్యాలయం, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయం ముట్టడి మరియు మెమోరండాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భవిష్యత్ కార్యాచరణ తీసుకోవడం కమిటీ తీర్మానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ కమిటీ చైర్మన్ వట్టం ఉపేందర్, జేఏసీ వైస్ చైర్మన్ వుకే రవి, జేఏసీ బాధ్యులు వాసం రామకృష్ణ దొర, కొర్స నరసింహ మూర్తి, పునేం రాంచందర్,దారబోయిన రమేష్, సోయం కన్నారాజు, చింత సర్వేశ్,వాసం నాగరాజు, మడి సాయిబాబు, ముద్దబోయిన రవి,ఇరుప రాజు, సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్ మరియు తుడుందెబ్బ నాయకులు కబ్బాక శ్రావణ్ కుమార్, చింత కృష్ణ, వట్టం జనార్ధన్, చందా మహేష్, సిద్ధబోయిన సర్వేశ్, చిరంజీవి, కాపుల సమ్మయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మానవతారాయ్ కి డాక్టరేట్ ప్రకటించడం పట్ల హర్షం

**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త** :కల్లూరు కు చెందిన మానవతారాయ్ కి ఉస్మానియా విశ్వవిద్యాలయం గురువారం డాక్టరేట్ ప్రకటించింది . ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ గవర్నర్ హైదరాబాద్ రాష్ట్ర మొట్టమొదటి చిట్టచివరి ముఖ్యమంత్రి డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు జీవితం సాహిత్యం అనే అంశంపై తెలుగు శాఖకు సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం గురువారం అతనికి



డాక్టరేట్ ప్రకటించింది. ప్రస్తుత సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిత్యానందరావు ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించారు .ఖమ్మం జిల్లా కల్లూరు కి చెందిన మానవతారాయ్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు .ఉస్మానియా కళాశాలలో ఎల్ఎల్బి పూర్తి చేసిన అతను హైకోర్టు న్యాయవాదుల సంఘం లో శాశ్వత సభ్యునిగా కొనసాగుతున్నారు. విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ గా పోరాటాలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెండుసార్లు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 10 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేసి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. అతనికి డాక్టరేట్ లభించడం పట్ల న్యాయవాదులు, విద్యార్థిని, నిరుద్యోగులు, కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, మండల ప్రముఖులు హర్షిస్తూ అభినందన వ్యక్తం చేస్తున్నారు.

## 12న జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపు!!**

*నేలకొండపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):*

ఈనెల 12 వ తేదీన సిపియం సీనియర్ నాయకులు, అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ) భవనం నందు జరుగుసున్న 34వ నెల నెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక రావెళ్ళ సత్యనారాయణ




భవనం నందు విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, మూర్ఛ (ఫిట్స్), తలనొప్పి, మూత్రపిండాల వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ మురకొండ వినోద్ బాబు ఎంబిబిఎస్, ఎండి, డిఎం నెఫ్రాలజీ (మూత్రపిండాల వ్యాధి నిపుణులు), డాక్టర్ యలమద్ది వినాష ఎంబిబిఎస్, ఎండి, డిఎం, న్యూరో ఫిజీషియన్, డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి (ఇఎన్టి) చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ హస్నద్ బాబా ఎంబిబిఎస్, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణుల రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మరింత సమాచారం కొరకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్ 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు నామినేషన్స్ నిల్ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో నరసింహారావు

*నేలకొండపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):*

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ల పర్వం గురువారం ప్రారంభమైంది. ఎంపీడీఓ, యంఈవో, ఐకేపీ కార్యాలయాల వద్ద ఎంపీటీసీ నామినేషన్ ల కౌంటర్స్ ను ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ స్థానాలకు ఆరు కౌంటర్లు, జడ్పీటీసీ ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటుఖి చేశారు. ప్రతీ కౌంటర్ వద్ద రిటర్నింగ్ అధికారి తో సిబ్బందిని ఏర్పాటు చేశారు. నామినేషన్ల పర్వం ను ఖమ్మం ఆర్డీవో నరసింహారావు పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆయన చెప్పారు. నామినేషన్ ల తొలిరోజైన గురువారం నామినేషన్ ఒక్కటి కూడ దాఖలు కాలేదు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పీఆర్ ఏఈ ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు అల్లం రవికుమార్, ఆలస్యం



## యువజన సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం

**డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షులు భూక్య వనజ రాథోడ్ వెల్లడి**

*నేలకొండపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):*

రాబోయే కాలంలో యువజన సమస్యల పై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు యువత సిద్ధం కావాలని డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షులు భూక్య వనజ రాథోడ్ పిలుపు నిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) పాలేరు డివిజన్ నూతన అధ్యక్షులుగా మూటాపురం గ్రామానికి చెందిన భూక్య వనజ రాథోడ్ ఇటీవల తిరుమలాయపాలెం మండలం లోని పిండిప్రోలు గ్రామంలో జరిగిన 13వ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ సత్యనారాయణ భవనం నందు జరిగిన డివైఎఫ్ఐ సంఘం మండల



కమిటీ సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ నూతన అధ్యక్షులు భూక్య వనజ రాథోడ్ మాట్లాడుతూ యువజన, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే యువత పట్ల వారికి ఉపాధి ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఫలితంగా సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాల్సి న యువత నేడు చదువును నిర్లక్ష్యం చేస్తూ, సామాజిక బాధ్యతలను విస్మరించి, చెడు వ్యసనాలకు బానిసలై తమ విలువైన జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం, దేశం సమాజం అభివృద్ధి సాధించాలంటే పాలకులు యువత పట్ల సరైన దృష్టి సారించాలని, సామాజిక చైతన్యాన్ని పెంచాలన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యువత ఆశలను నిర్వీర్యం చేస్తూ మతం పేరుతో కులం పేరుతో వారి మధ్య అంతరాలను సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. యువజన సమస్యలు పరిష్కరించేందుకు అందరు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం డివిజన్ నాయకులు రాసాల నవీన్, దొండా నరసింహారావు, బొడ్డు వెంకటేశ్వర్లు (సెల్వరాజ్), షేక్ జానీ, పెదపాక వినయ్, రాయపాటి సిద్ధు, కొలికపొంగు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్19 కబడ్డీ పోటీలకు ఎంజేపీ కూసుమంచి గురుకుల విద్యార్థి

*కూసుమంచి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త) :*

సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి యస్జీఎఫ్ కబడ్డీ పోటీల్లో మహాత్మా జ్యోతీబాపూలే బీజీ గురుకులం కూసుమంచి విద్యార్థి



ఎన్.సాయికృష్ణ 10వ తరగతి, అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఈ పోటీల్లో విజయం సాధించి, మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 10, 11, 12 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర అంతర్‌జిల్లాల అండర్19 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా బీసీ గురుకుల ఆర్‌సీఓ సీహెచ్ రాంబాబు మాట్లాడుతూ "ఈ విజయం విద్యార్థులకు ప్రేరణాత్మకమైంది. క్రీడలలో కృషి, పట్టుదలతో రాణించిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మరింత ప్రతిభ కనబరుస్తారని నమ్మకం ఉంది. అని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేరబోయిన మల్లయ్య, పీఈటీ నరసింహతో పాటు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది విద్యార్థి సాయికృష్ణ ని అభినందించారు. మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.




## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.

**బీసీ సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

*కూసుమంచి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ పార్టీ మరోమారు తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయుటంలో వెనుకంజ వేసిందికాక స్థానిక ఎన్నికల విషయంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు అమలు కాని వాదనను ముందుకు తెచ్చి మరోసారి మోసం చేసిందని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు.



బీసీల న్యాయబద్ధమైన 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే ప్రక్రియలో విడుదల చేసిన జీవో నెంబర్ 9 కోర్టులో నిలవదు అని తెలిసినప్పటికీ బీసీ సమాజాన్ని మోసం చేయడమే లక్ష్యంగా జీవో నెంబర్ 9 జారీ చేసి స్థానిక సంస్థల ఎలక్షన్ లకు వెళ్ళటం ఆ పార్టీకి బీసీల పట్ల ఉన్న ప్రేమను తెలియజేస్తుంది. పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుందామనుకున్న అభ్యర్థులను కూడ కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బీజీ సమాజంను మోసం చేయకుండా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను చిత్తశుద్ధిగా సుప్రీం కోర్టుకు వెళ్లి అయినా సరే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మరోకసారి నిరాశను మిగిల్చింది. స్థానిక సంస్థలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకపోవడం వలన గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయాయని అన్నారు. వీధులలో కనీసము బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లే పరిస్థితి లేదు. గ్రామపంచాయతీ పరిధిలో వివిధ పనులతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు కూడా చేసే పరిస్థితి లేదు. గ్రామ కార్యదర్శుల పై ఆర్థికభారం పడటం వలన, పారిశుధ్య కార్మికులకు కనీసం జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో ఉండటమే కాక, కనీసం వారు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టుటకు వెనకడుగు వేస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం చట్టబద్ధంగా రిజర్వేషన్ కల్పించి త్వరగా ఎలక్షన్ లు నిర్వహించ వలసిందిగా కోరారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బీసీ డిక్లరేషన్ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పైనే ఉన్నది అని గుర్తు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు ఇద్దరు నామినేషన్ దాఖలు

*మోటకొండూర్ అక్టోబర్ 9 (ప్రభాతవార్త) :*

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా జెడ్పీటీసీ, ఎం పీ టీ సీ ఎన్నికల నోటిఫికేషన్ అధికారులు ఉదయం విడుదల చేశారు. ఒక్కు స్పెషల్ ఆఫీసర్, ముగ్గురు రిటర్నింగ్ అధికారులను నియమించారు. తొలివిడత ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమైంది . మండల పరిషత్ కార్యాలయంలో అధికా రులు నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ కాటపల్లి అభ్యర్థి పచ్చిపట్ల మదర్ గౌడ్ నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీటీస మాటూరు అభ్యర్థిగా మంతపురి నరేందర్ నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు, రిటర్నింగ్ అధికారులు హేమంత్ కుమార్, మహేష్ రెడ్డి, రమాదేవి, ఎంపీడీవో ఇందిరా, ఎంపీ ఓ చంద్రశేఖర రావు, స్థానిక ఎస్సై అశోక్, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సెక్రటరీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గంజాయిని పట్టుకున్న పోలీసులు

*తుర్కపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవా*

ములకలపల్లి గ్రామ పరిధిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో టాటా ఏస్ వాహనంలో బ్రౌన్ టేపు వేసిన రెండు కవర్లలో సుమారు 1.460 కిలో గంజాయి దొరికిందని ఎస్సై తగ్గియుద్దీన్ తెలిపారు. గురువారం వివరాలు తెలుపుతూ వాహనంలో అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందని తెలుసుకొని ములకలపల్లి గ్రామ పరిధిలోవాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి దొరికిందని, నిందితులు ఒడిస్సా రాష్ట్రం నుండి రైల్లో కాగేష్ అనే వ్యక్తి నుండి గంజాయిని సేకరించి అమ్ముతున్నారని, అట్టి నిందితులు మడావత్ చరణ్, గుగులోతు తరుణ్, బిలియా నాయక్ తండాకు చెందిన వారిని తెలిపారు. 1.460 కిలోల గంజాయి, టాటా ఏస్ వాహనం, రెండు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# పల్లె పోరు... నిరుత్సాహం

### నిన్నటిదాకా పల్లెల్లో ఎన్నికల సంబరాలు

### హైకోర్టు స్టే తో ఒక్కసారిగా నేతల్లో నిశ్శబ్దం




జూలూరుపాడు, ప్రభాతవార్త

నిన్నటిదాకా పల్లెలో ఎక్కడ చూసినా స్థానిక ఎన్నికల సంబరాలు...కూడళ్ళలో నలుగురిద్దరు కూర్చున్న చోట రిజర్వేషన్ల ముచ్చట్లు... జడ్పిటీసి, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డుల స్థానాలకు పోటీ చేసే విషయంపై జోరుగా చర్చలు.. టికెట్ల కోసం ప్రధాన పార్టీల ముఖ్య నేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షి ణలు.. ఇవన్నీ గురువారం సాయంత్రం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ పై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఒక్కసారిగా మండలంలో రాజకీయ వాతావరణాన్ని నిశ్శబ్దం చేశాయి. .గ్రామపంచాయతీలకు పాలక మండలిలు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. గ్రామ పంచాయతీలకు నిధులు కూడా రాకుండా పోయాయి. పర్యవసానంగా పల్లెల్లో ప్రజలు పలు విధాలుగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పల్లెలు రెండేళ్లుగా ఎదురుచూస్తున్నాయి. అనేక గందరగోళాలు, వివాదాల అనంతరం ఎట్టకేలకు ఎన్నికల సంఘం ఇటీవల ఎన్నికల షెడ్యూల్ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఇవ్వడాన్ని సవాల్ చేయడంపై హైకోర్టు రెండు రోజుల విచారణ అనంతరం తాజాగా స్టే ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గురువారం వచ్చిన తొలి ఫేజ్ నోటిఫికేషన్ సాయంత్రం సమయానికి అర్థరహితంగా మారిపోయింది. దీంతో రాజకీయ నేతల్లో ఒక్కసారిగా నిరుత్సాహాన్ని నింపింది. గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిసి, నామినేషన్లు దాఖలు చేసేందుకు మండలంలోని పలు గ్రామాల నుంచి ఆశావహులు పరుగులు పెట్టారు. అధికార యంత్రాంగం సైతం మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు చేసింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు కూడా నిర్వహించారు. నామినేషన్ దాఖలు కోసం అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం ఎన్నికల్లో పోటీకి ఉత్సాహం ఉన్న వ్యక్తులు నానాయాతన పడ్డారు. గత వారం రోజులుగా రాజకీయ పార్టీలు సైతం ఎన్నికల బరిలో నిలిపేందుకు ధీటైన అభ్యర్థుల కోసం సుదీర్ఘ సమాలోచనలు చేశాయి. ముందుగా అన్ని పార్టీలు తమ అభ్యర్థులతో నామినేషన్లు వేసేందుకు కూడా రంగం సిద్ధం చేసుకున్నాయి. పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయం వేడెక్కుతున్న వేళ ఎన్నికలు వాయిదా పడటం అంతటా చర్చనీయాంశంగా మారింది.



## 23లోపు మ్యానువల్ స్కావెంజర్స్‌పై అభ్యంతరాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం అక్టోబర్ 09, ప్రభాతవార్త :

అక్టోబర్ 23 లోపు మ్యానువల్ స్కావెంజర్స్ పై అభ్యంతరాలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సుప్రీం కోర్టు ఉత్తర్వులు, భారత ప్రభుత్వం జారీ చేసిన మాన్యువల్ స్కావెంజర్స్ యొక్క మార్గదర్శకాలను అనుసరించి మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం 2013 ప్రకారం మాన్యువల్ స్కావెంజర్ సర్వే కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి అధికారులు నిర్వహించిన సర్వేలో ఖమ్మం జిల్లాలో ఎటువంటి మ్యానువల్ స్కావెంజర్స్ గుర్తించలేదని తెలిసిందని దీనిపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 23 సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయం, కలెక్టరేట్, రూమ్ నెంబర్ ఓ34 నందు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 23 సాయంత్రం ఐదు గంటల వరకు ఎటువంటి అభ్యంతరాలు రాకపోతే ఖమ్మం జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ లేని జిల్లాగా ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## మద్యం టెండర్ల దరఖాస్తులకు 18వ తేదీ వరకు గడువు

### పాల్వంచ ఎక్సైజ్ సి. ఐ ఎం. ప్రసాద్

పాల్వంచ క్రైమ్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

ప్రభుత్వ మద్యం పాలసీ లో భాగంగా 2025 2027 సంవత్సరాలకు గాను మద్యం దుకాణాలకు ఈనెల 18 తేదీ కల్లా దరఖాస్తులను అందజేయాలని పాల్వంచ ఎక్సైజ్ సి. ఐ ఎం. ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 13 మద్యం దుకాణాలకు గాను పాల్వంచ మండల పరిధిలో 9, ముల్కలపల్లి మండలం పరిధిలో 4 మద్యం దుకాణాలు ఉన్నాయని వీటితోపాటు పాల్వంచ టౌన్ పరిధి లో8 మద్యం దుకాణాలు ఓపెన్ కేటగిరీ కి చెందినవని అట్టి మద్యం దుకాణాలకు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని సి.ఐ ఎం.ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారం పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మ గుడి దగ్గర కేటీ జగన్నాధపురం మద్యం దుకాణం, ముల్కలపల్లిలోని 4 మద్యం దుకాణాలు మొత్తం 5 మద్యం దుకాణాలు ఎస్ టీ (షెడ్యూల్ తెగలు) కి కేటాయించడం జరిగిందని తెలిపారు.మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రభుత్వం చాలా సులభతరం చేసిందని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి, 3 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, రూ. 3 లక్షల రూపాయలు డీ డీ లేదా చలాన్ తో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ కాపీ ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను జిల్లా ప్రోహిబిషన్ !! ఎక్సైజ్ అధికారి కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు ఇవ్వవచ్చని, అంతే కాకుండా ఒక వ్యక్తి తన పేరు మీద ఎన్ని మద్యం దుకాణాలకు ఐనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 21 సంవత్సరాలు నిండిన ఆశక్తి గలవారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, అదేవిధంగా దీనికి సంబంధించిన సమాచారం కావాలంటే 8712658852 కి కాల్ చేయవచ్చని ఎక్సైజ్ సి. ఐ ఎం. ప్రసాద్ తెలిపారు.

## ప్రైవేట్ చిట్టిలు నడిపిన వ్యక్తికి ఐదేళ్లు జైలు శిక్ష

### తీర్పు చెప్పిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

ప్రైవేటు చిట్టి లు నడిపి మోసం చేసిన వ్యక్తికి ఐదు సంవత్సరముల కారాగార శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి... కొత్తగూడెం బస్తి చెందిన ఎండి నిజాముద్దీన్ స్థానికంగా గంగాభిషన్ బస్తి కి చెందిన జక్కుల వెంకన్న తన కుటుంబంతో గత కొన్ని సంవత్సరంల నుండి నివాసం ఉన్నందున పరిచయాలు బాగా పెరిగినందున మనిషికి రూ.ఒక లక్ష, రూ .ఒకటిన్నర లక్ష విలువగల చిట్టి లు నిర్వహించాడు తనతో పాటు ఎల్.సుధ,పరపతి ,లక్ష్మణ్ రెడ్డి, పేరం నరేష్ , కోలా, సాల్మన్ రాజు, పరపతి వీరబాబు, మణమ్మ ,పెరుమాళ్ళ నాగేశ్వరరావు మరికొందరు మొత్తం 20 మంది కలిసి అతని వద్ద చిట్టీలు వేయించుకున్నారు. ఎటువంటి బాకీలు లేకుండా చెల్లించినప్పటికిని మొత్తం రూ.16, 41,000 చెల్లించకుండా మోసం చేసి పారిపోయాడని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 2017 నవంబర్ 25న అప్పటి ఎస్ ఐ. జి.తిరుపతికి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకోగా అప్పటి ఇన్స్పెక్టర్ కే. కుమారస్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం జక్కుల వెంకన్న పై నేరం ఋజువు కాగా సెక్షన్ 420 ఐ.పి.సి. ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ.3,000 ల జరిమానా, సెక్షన్ 5 తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,1999 ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ .3000 జరిమానా కలిపి మొత్తం 6000 జరిమానా చెల్లించాల్సిందిగా తీర్పు చెప్పారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలెనని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించారు .కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ నేరేడు వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి కె.వీరన్న లు సహకరించారు.

## బీసీ లకు మళ్ళీ అన్యాయమే : ఆర్జేసి కృష్ణ

ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 9, ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించటం తో బీసీ కులస్తులకు మళ్ళీ అన్యాయమే జరిగినట్లయ్యిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పేర్కొన్నారు.గురువారం ఖమ్మం ఆర్జే సి కళాశాలలో ఏర్పాటు చేసిన బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడారు. బీసీలకు 42!! శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.ఉభయ సభల్లో ను బిల్లు ఆమోదం పొందాక ఇలా జరగడం అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని చూపుతుందన్నారు.చీకట్లో గొంగడి కప్పుకొని చాటున్నగా రిజర్వేషన్ ఇవ్వొచ్చా లేదా అని ప్రభుత్వం చూస్తుందాని మండి పడ్డారు.జనాభా దామాషా ప్రకారం హక్కుగా రావాల్సిన రిజర్వేషన్లనుఅడ్డుకోవాలని హై కోర్టులో,సుప్రీంకోర్టులో కేసు వేశారని ఆరోపించారు. ఏది ఏమైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లేనియెడల ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు కురాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు, కత్తి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల పురస్కరించుకొని అన్నదానం

### ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు

రుద్రంపూర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

మహా అన్నప్రసాద కార్యక్రమాలు మనలో ఐక్యతను, ప్రేమాభిమానాలను పెంపొందిం చడంలో దోహద పడతాయని. సింగరేణి ప్రాంతంలో కార్మికుల ఐక్యతకు ఇవి నిదర్శనాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు అన్నారు.దేవి నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకొని సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ కార్యాలయంలో నెలవైవున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం మొదలైన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అమ్మవారి కృపకు కృతజ్ఞతగా ప్రతి సంవత్సరం నవరాత్రులలో అన్నదానం నిర్వహించడం ఆనవా యితీగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ప్రసాదంగా వడ్డించిన అన్నసమయాల్లో శుద్ధత, నాణ్యతకు పెద్ద పీట వేశారు.భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి అనంతరం ప్రసాదం స్వీకరించారు. ఈ కార్య క్రమంలో ఎస్ ఓటు జీఎం కోటిరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్. అభిలాష్, సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ గట్టయ్య, జూనియర్ ఇన్స్పెక్టర్ టి. వెంకటేశ్వర్లు , సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి , జమేదర్ జయరాజు, కే కుమార్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ జితుకు రాంబాబు పాల్గొన్నారు.